జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 01 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 266 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:24 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వందేమాతరం'తో స్వాతంత్ర్య కాంక్ష రగిలింది

**అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు**

**మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు

మిగతా 12లో..

## వెనెజువెలాపై ఏ క్షణంలోనైనా అమెరికా దాడి..

**ఎయిర్ స్పేస్ క్లోజ్ అంటూ ట్రంప్ ప్రకటన**

**అంతర్జాతీయంగా పెరుగుతున్న ఉద్రిక్తతలు**

వెనెజువెలా గగనతలాన్ని పూర్తిగా మూసివేసినట్లు భావించాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనతో అంతర్జాతీయంగా ఉద్రిక్తత నెలకొంది. అమెరికా ఏ క్షణంలోనైనా

మిగతా 2లో..



# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

## ప్రణాళికబద్ధమైన అభివృద్ధి



- అభివృద్ధికి పారదర్శక పాలసీలు
- ఆర్థిక విజన్‌తో విజన్ డాక్యుమెంట్
- లక్షలాది మందిని భాగస్వాములను చేస్తాం
- సంక్షేమ పథకాల అమలుకు తోడ్పాటు
- ఐఎస్‌బీ, నీతిఆయోగ్ సంస్థల సహకారం
- క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలతో ముందుకు
- బడా పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- 8, 9లలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ విడుదల
- గ్లోబల్ సమ్మిట్‌కు రానున్న ప్రధాని మోదీ

గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పారదర్శక విధానలతో అద్భుతమైన పాలసీని జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేసినట్లు వెల్లడించారు.సంక్షేమ పథకాల అమలుకు విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేశామని, విజన్ డాక్యుమెంట్-2047లో రెండు ప్రధాన అంశాలుగా విజన్, స్ట్రాటజీ ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలని పేర్కొన్నారు. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. విజన్ డాక్యుమెంట్‌లో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఐఎస్‌బీ, నీతిఆయోగ్ సంస్థల సహకారంతో విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు.గ్రేటర్ హైదరాబాద్‌లో 4 రకాలుగా స్థానిక సంస్థల పాలన జరిగేదని రేవంత్ రెడ్డి అన్నారు.

## నేటినుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- వాడి వేడిగా జరగనున్న సమావేశాలు
- పార్లమెంట్ ముందుకు రానున్న కీలక బిల్లులు
- ఢిల్లీ కాలుష్య సమస్యపై చర్చించే అవకాశం
- సర్ విధానంపై విపక్షాలు పట్టుబట్టే చాన్స్
- పార్లమెంట్ ను స్తంభింపజేయాలని యోచన
- దిల్లీ పేలుడుపై చర్చించాలని విపక్షాలు డిమాండ్



ఢిల్లీ వాయు కాలుష్యం ఈసారి పార్లమెంట్‌ను కమ్మేయనుంది.. అత్యంత ప్రమాదకర స్థాయిలో ప్రజలు శ్వాసించాలంటే భయపడేలా ఉన్న వాయు నాణ్యత గురించి దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంట్లో చర్చ పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. నేటి నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తనున్నాయి. సోమవారం మొదలై డిసెంబర్ 19 వరకు 15 సిట్టింగుల్లో జరిగే సమావేశాలు వాడి వేడిగా జరగనున్నాయి.పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరిగేందుకు విపక్షాల సహకారం కోరుతూ ఆదివారం కేంద్రం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్,పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగే సమావేశంలో అన్ని పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు పాల్గొన్నారు. బిల్లుల ఎజెండాను అన్ని పక్షాలకు అందజేయడమే కాకుండా సభ సజావుగా సాగేందుకు సహకరించాలని,కీలక బిల్లులపై జరిగే చర్చల్లో

### తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

- 25 వేలకు పైగా నామినేషన్లు దాఖలు
- కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతకు నామినేషన్ల పర్వం ముగిసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశ ఎన్నికల కోసం సర్పంచ్ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు గాను 25,654 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల చివరి రోజైన శనివారం ఒక్కరోజే 17,940 మంది తమ పత్రాలు సమర్పించడం విశేషం. అటు వార్డు సభ్యుల స్థానాలకు కూడా తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా

### ప్రతిభావంతులైన భారతీయులతో అమెరికా ప్రయోజనం

**అమెరికా ఆర్థిక పురోగతికి గణనీయమైన కృషి**

**టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ కీలక వ్యాఖ్యలు**

దశాబ్దాలుగా ప్రతిభావంతులైన భారతీయులను నియమించుకుని అమెరికా అపారమైన ప్రయోజనాలను పొందిందని టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ అన్నారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెల్ల, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వంటి భారతీయులు

### సర్ గడువు డిసెంబర్ 11 వరకు పొడిగింపు

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వారం పాటు కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేసింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ డిసెంబర్ 4తో పూర్తికావాల్సి ఉండగా డిసెంబర్ 11 వరకు ఈసీ పొడిగించింది. అందుకు

## రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణం

- కుంభకోణంలో మీకు భాగం ఉందా?
- చర్యలు తీసుకుంటారా? మౌనంగా ఉంటారా?
- మౌనంగా ఉంటే మీ అంగీకారంతోనే దందా
- రాహుల్‌కు మాజీ మంత్రి కేటీఆర్ నిలదీత
- రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ
- రూ.5 లక్షల భూ కుంభకోణంపై ఫిర్యాదు



భారీ అవినీతికి తెరలేపి భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణానికి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నాడని తీవ్ర ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన లేఖ రాశారు. రేవంత్ రెడ్డి అవినీతి, భూ కుంభకోణం అని చెబుతూ దీనిపై చర్యలు తీసుకుంటారా? మౌనంగా ఉంటారా? అని ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. మౌనంగా ఉంటే మీ అంగీకారంతోనే ఈ కుంభకోణం జరిగిందని భావించినట్లు అవుతుందని

### నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్త ఎఫ్ఐఆర్

- 2,000 కోట్ల ఆస్తులపై అభియోగం
- సోనియా, రాహుల్ గాంధీపై నమోదు
- డిసెంబర్ 16న విచారణకు అవకాశం




నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఢిల్లీ పోలీసులు కొత్త ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాతోపాటు మరో

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

### రెండు బస్సులు ఢీ, 11 మంది మృతి

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జర్నీ సినిమాలోని సీన్ ని తలపించేలా.. రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 11 మంది ప్రయాణికులు చనిపోయారు. 40 మంది గాయపడ్డారు. శివగంగ జిల్లా కారైకుడి సమీపంలో ఈ యాక్సిడెంట్ జరిగింది. ప్రమాదంలో గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో రెండు బస్సులు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి.ఇవి తమిళనాడుకి చెందిన గవర్నమెంట్ బస్సులు. కారైకుడికి 15 కిలోమీటర్ల దూరంలో



# సంపాదకీయం

## రైతు పరిస్థితి అగమ్మగోచరం

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేందప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల పక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు.ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింఏ రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

## కాలిఫోర్నియాలో కాల్పులు..

అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం చోటుచేసుకుంది. కాలిఫోర్నియా రాష్ట్రంలోని స్టాక్ టన్ నగరంలో శనివారం రాత్రి కొందరు దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. స్థానికంగా ఉన్న ఓ బాంక్వెట్ హాల్ లో పుట్టిన రోజు వేడుకలు జరుగుతుండగా ఒక్కసారిగా చొరబడ్డ దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు శాన్ జోక్విన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో నలుగురు మరణించగా, పది మందికి బుల్లెట్ గాయాలయ్యాయని పేర్కొంది. దుండగుల కాల్పుల్లో గాయపడిన వారిలో పలువురు చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిపింది. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, బాధితులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు వెల్లడించారు. అయితే, ఈ కాల్పులకు కారణమేంటనేది తెలియరాలేదని వివరించారు. మృతులను గుర్తించాల్సి ఉందని చెప్పారు.



# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణను 3 విభాగాలుగా విభజించుకున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలపై ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలని ఆయన పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో సంక్షోభాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నామని, దీన్ని యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నామన్నారు. తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు త్వరలో రాబోతున్నాయన్నారు.ఔటర్ రింగ్‌రోడ్డు అవతల ఇప్పుడు కొత్తగా రీజినల్ రింగ్‌రోడ్డు రాబోతుంది. సూత్రప్రాయంగా కేంద్ర ఆమోదించింది. ఓఆర్ ఆర్ 168 కిలో మీటర్లు ఉంటే ఆర్ఆర్ఆర్ 320 కిలో మీటర్లతో అద్భుతమైన మణిహారంలా ఉండబోతుంది. దీన్ని పెరి అర్బన్ రీజియన్ ఎకానమీగా వ్యవహరించబోతున్నాం. కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ విధానాలు తీసుకువస్తున్నాం. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పాలసీ తీసుకువస్తున్నాం. ప్యూర్‌లో భాగంగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, బుల్లెట్ రైళ్లు వస్తాయని అన్నారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని రేవంత్ రెడ్డి అన్నారు. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను సులభంగా ఆకర్షించవచ్చని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తామని, కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మూడు అంశాలతో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేశామన్నారు. ఆదాయం పెంచి పేదలకు పంచే విధానంతోనే తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తయారు చేస్తామన్నారు.న్యూట్రిషన్ పెంచి నాణ్యమైన ఆహారం ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిలిపేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. భారత ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ భాగస్వామ్యం 5 శాతంగా ఉందని, దానిని, 10 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజాభవన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేశామని, దానిని ఉపముఖ్యమంత్రి భట్టి పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణకు చైనా, జపాన్, జర్మనీ, సౌత్ కొరియా, సింగపూర్ దేశాలు ఆదర్శమని, పొరుగు రాష్ట్రాలతో తమ పోటీ కాదన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతోనే మా పోటీ అని సీఎం స్పష్టం చేశారు. ఆయా దేశాల నుంచి బడా పారిశ్రామికవేత్తలను ఆకర్షించి తెలంగాణకు పెట్టుబడులు తీసుకురానున్నట్లు తెలిపారు.డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను పెద్దఎత్తున ప్రజలు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 13న ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ హైదరాబాద్ వస్తున్నారని, ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆయన ఆడతారని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పేరిట నిర్వహిస్తున్న సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సదస్సుకు ఆహ్వానించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి వెళ్లి ఆహ్వానం పలకనున్నారు. ఈ సదస్సుకు ప్రధానితో సహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, ఇతర రంగాల ప్రముఖులకు ఆహ్వానం పలకనున్నారు. ఈ మేరకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ ఏర్పాటైంది. హైదరాబాద్‌లో డిసెంబర్ 8, 9వ తేదీల్లో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. పెట్టుబడులే లక్ష్యంగా.. యువతకు అవగాహన కల్పించేందుకు ఈరోజున వస్తే సెలవు పబ్‌లు, జులాయిగా తిరగడంపై కొడుకును తల్లి చితకబాదింది.సదస్సుకు ఆహ్వానించే వారి స్థాయికి తగినట్లు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఆహ్వానాలు అందించనున్నట్లు సమాచారం. ఈ ఆహ్వాన కమిటీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమన్వయం చేయనున్నారు. ఆహ్వానాలకు సంబంధించి వివరాలను డ్యాష్‌బోర్డ్ ద్వారా రేవంత్ రెడ్డి పర్యవేక్షించనున్నారు. వివిధ రంగాలకు సంబంధించి ఇప్పటికే 4,500 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు పంపగా.. అందులో వెయ్యి మంది ఇప్పటికే తమ రాకను నిర్ధారించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ కార్యాక్రమానికి ఎలాంటి అవాంతరాలు లేకుండా దిగ్విజయం వైపు నడిపిస్తున్నారని మండిపడ్డారు.



# గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

### రైతులను వదిలేసి రాజకీయాలా?

### సోయాబీన్ పంటపై రేవంత్ రెడ్డికి సోయిలేదా?

### కాంగ్రెస్ ఓడితేనే రెండు పంటలకు రైతుబంధు

### రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి హరీశ్ రావు ఆగ్రహం

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడగొడితేనే రెండు పంటలకు రైతుబంధు వస్తదని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. '11 సార్లు రైతు బంధు కేసీఆర్ ఇచ్చాడు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది' అని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 70 లక్షల ఎకరాలకు రైతుబంధు ఒకటే సారి ఇస్తామని ఇస్తామని చెప్పి మళ్లీ రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట కొనుగోళ్లపై దృష్టి సారించకుండా రాజకీయాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆదివారం పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వైఫల్యాలు, మోసాలు ఏకరువు పెట్టారు. రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాడని మండిపడ్డారు. 'నారాయణఖేడ్‌లో అయినా.. రాష్ట్రంలో అయినా మొక్కజొన్నలు, సోయాబీన్ పంట కొని నెల రోజులు దాటింది. మక్క, సోయాబీన్ కు ఇప్పటిదాకా ఒక్క రూపాయి ప్రభుత్వం విడుదల చేయలేదు' అని తెలిపారు. 'పంట కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడు. 48 రోజులు దాటినా ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రైతులకు చెల్లించలేదు' అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హరీశ్ రావు ఆరోపించారు.రాష్ట్రంలో సోయాబీన్ రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పంటను కొనుగోలు చేయకుండా.. కొన్న పంటను కూడా వాపస్ పంపిస్తున్నారని హరీశ్ రావు తెలిపారు. 'వెంటనే మొక్కజొన్న,



సోయాబీన్ పంట కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేయాలి. వెంటనే రూ.1,150 కోట్లను యాసంగి బోనస్ కింద సన్న వడ్లకు చెల్లించాలి' అని డిమాండ్ చేశారు. రైతుబంధు ఎగ్గొట్టే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నాడని.. ఇప్పటికే బోనస్, పంటల బీమా ఎగ్గొట్టిండు అని హరీశ్ రావు గుర్తుచేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో మొట్టమొదటిసారి రైతుబంధు పథకాన్ని తెచ్చాడని హరీశ్ రావు తెలిపారు. 'రైతులందరికీ రైతుబంధు సంవత్సరానికి రెండుసార్లు ఇచ్చాడు.కాంగ్రెస్ పార్టీని సర్పంచ్ ఎన్నికల్లో ఓడగొట్టాలి.. లేకపోతే రైతుబంధు పోతుంది' అని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పత్తి దిగుబడి చాలా తగ్గిపోయిందని.. పత్తి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాసంగికి పత్తి రైతులకు రైతుబంధు ఎగ్గొట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు.

## వందేమాతరం'తో స్వాతంత్ర్య కాంక్ష రగిలింది

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్‌కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్‌వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్-2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్-2 వైఫల్యం తర్వాతే చంద్రయాన్-3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.'2019 సంవత్సరంలో చంద్రయాన్-2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ ల్యాండర్‌తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్-3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్-3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్‌కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు.'హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్‌ఓ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్ఎస్ మాహీ నౌకను భారత నేవీకి అందించాం. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఎపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చే బిడ్‌ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు.జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని తెలిపారు. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు.

## వెనెజువెలాపై ఏ క్షణంలోనైనా అమెరికా దాడి..

మొదటిపేజీ తరువాయి..

వెనెజువెలాపై దాడులు జరిపే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. త్వరలో వెనెజువెలా భూభాగంపై ఆపరేషన్లు చేపడతామని ట్రంప్ రెండు రోజుల క్రితమే వెల్లడించారు. తాజాగా ఎయిర్ స్పేస్ క్లోజ్ చేసినట్లు భావించాలని ప్రకటించడంతో ఏ క్షణంలోనైనా దాడులు మొదలు కావొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్ మాఫియాకు వెనెజువెలా స్వర్గధామంగా మారిందని, సముద్ర మార్గంలో అమెరికాలోకి భారీ ఎత్తున డ్రగ్స్ చేరవేస్తున్నారని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆరోపించిన విషయం తెలిసిందే. డ్రగ్ మాఫియాను నిర్మూలిస్తామని పలుమార్లు హెచ్చరికలు కూడా ఆయన జారీ చేశారు. ఇప్పటికే కరేబియన్ సముద్రంలో అమెరికా తన యుద్ధ నౌకలను మోహరించింది. దీంతో వెనెజువెలాతో పాటు అమెరికాలోనూ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.'విమానయాన సంస్థలు, పైలట్లు, మానవ అక్రమణదారులు, డ్రగ్ డీలర్లు.. అందరూ జాగ్రత్తగా వినండి.

## విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో సత్సంగ్



**మంచిర్యాల, 30, నవంబర్ (ప్రజాజ్యోతి) :** పట్టణంలోని రిటైర్మెంట్ కాలనీలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి ఆధ్వర్యంలో సత్సంగ్‌ను నిర్వహించారు ఈ కార్యక్రమం లో మాతృశక్తి ప్రాంత సహ సంయోజిక శ్రీవాణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, మహిళలందరూ స్వధర్మాన్ని పాటించాలని, ప్రాచ్చాత్య పోగడలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపర్తి కనకతార, జిల్లా కార్యదర్శి వేముల రమేష్, నగర కార్యదర్శి ఇరుకుల రాజేశం, అధ్యక్షులు మొగిలయ్య, ఉపాధ్యక్షులు అల్లం సంపత్, విద్యాసాగర్, కోశాధికారి విష్ణు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానం సిపిఎస్ స్థానంలో
# పాత పెన్షన్ ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

**టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**

**మంచిర్యాల, 30, నవంబర్ (ప్రజాజ్యోతి) :** నూతన పెన్షన్ విధానం సిపిఎస్ స్థానంలో పాత పెన్షన్ ఓపిఎస్ ను పునరుద్ధరించాలని టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కోరారు. టీఎన్జీవో కార్యవర్గ సమావేశం ఆదివారం టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో జిల్లా కార్యవర్గ సమావేశం ను నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలు, 5డిఏలు వెంటనే ఇవ్వాలని జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి రాష్ట్ర కార్యవర్గానికి పంపడం జరిగిన్దన్నారు. అదే విధంగా డిసెంబరు మాసంలో జిల్లాలోని ఆరు యూనిట్లు సభ్యత్వ నమోదును 100 శాతం పూర్తి చేయాలని, నూతన సంవత్సరం పురస్కరించుకొని క్యాలెండర్ డైరీ ఆవిష్కరణకు ప్రతి యూనిట్ నుంచి సహాయ సహకారాలు అందించి నూతన సంవత్సరంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను ఘనంగా చేయాలని తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం




కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, రాంకుమార్, తిరుపతి, అంజయ్య, శ్రీధరాజు, శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, ప్రచార కార్యదర్శి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలి

**– స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలీ**
**– కలవేన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**మంచిర్యాల, 30, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మావోయిస్టు ల పట్ల కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి శాంతి చర్చల ద్వారా పరిష్కార మార్గాన్ని ఎంచుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ సూచించారు. సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యవర్గ, మండ లం కార్యదర్శుల సమావేశం పార్టీ జిల్లా కార్యాలయం లో జిల్లా కార్య వర్గ సభ్యులు కారుకూరి నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్. పాల్గొని మాట్లాడుతూ, మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా బూటకపు ఎన్కౌంటర్ తరువాత దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు నిరసన తెలిపారు. మెజారిటీ ప్రజల ఆలోచన లను గౌరవించాలని కోరారు. జిల్లాలో సిపిఐ బలపరిచి పోటీచేస్తున్న అభ్యర్థులను సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అయన కోరారు. డిసెంబర్ 26న రామకృష్ణాపూర్‌లో సిపిఐ వంద సంవత్సరాల శత జయంతి వేడుకల ముగింపు బహి రంగ సభ నిర్వహించనున్నామని, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, మిట్టపల్లి వెంకట స్వామి, చిప్ప నర్సయ్య, బోల్లం పూర్ణిమ, ^{}రెగుంట చంద్రశేఖర్, రేగుంట చంద్రకళ, జోగుల మల్లయ్య, ఇప్పకయాల లింగయ్య, కారుకూరి నగేష్, మిట్టపల్లి శ్రీనివాస్, దుర్గరాజ్, ఆడెపు రాజమొగిలి, కొండూ బాణేష్, దేవి పోచన్న, పట్టణ, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత దరఖాస్తుల ప్రక్రియ సజావుగా పూర్తి

**– సర్పంచ్ ఎన్నికల కోసం 518 నామినేషన్లు**
**– వార్డ్ మెంబర్లకు 1749 నామినేషన్లు**







**మంచిర్యాల, 30, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత సర్పంచ్, వార్డ్ మెంబర్ల తొలి విడత దరఖాస్తుల ప్రక్రియను సంబధిత అధికారులు సజావుగా పూర్తి చేశారు. డిసెంబర్ 11న జరిగే తొలి విడత సర్పంచ్ ఎన్నికల కోసం మొదటి ఫేజ్ నామినేషన్ గురువారం నుంచి అనగా నవంబర్, 27 నుంచి 29 వరకు దరఖాస్తులను జిల్లలో స్వీకరించారు. జిల్లాలోని 16 మండలాలలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికలకు మొదటి విడత జరుగుతున్న దండేపల్లి మండలం లో 31 సర్పంచు ఎన్నికలకు 171 మంది నామినేషన్ లను దాఖలు చేశారు. హాజీపూర్ మండలంలో 12 సర్పంచు ఎన్నికలకు 74 మంది, జన్నారం మండలంలో 29 సర్పంచు ఎన్నికలకు 170 మంది, లక్షట్టిపేట మండలంలో 18 సర్పంచు ఎన్నికలకు 103 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మొత్తం ఎన్నికలు జరుతున్న ఈ నాలుగు మండలాలకు కలిపి 90 సర్పంచులకు గాను 518 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చెశారు. అదేవిధంగా వార్డ్ మెంబర్ల పదవులు 816 కాగా, నామినేషన్లు దండేపల్లి మండలంలో 278 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 576 మంది నామినేషన్ లను దాఖలు చేశారు. హాజీపూర్ మండలంలో 106 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 245 మంది, జన్నారం మండలంలో 272 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 543 మంది, లక్షట్టిపేట మండలంలో 160 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 385 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు . మొత్తం ఎన్నికలు జరుతున్న ఈ నాలుగు మండలాలకు కలిపి 816 వార్డ్ మెంబర్ల లకు గాను 1749 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చెశారు. ఇక అసలు విషయానికి వస్తే నామనేషన్ వీరంతా ఉపసంహరణ తేది లోపు ఎంతమంది ఎన్నకల పోటీలో ఉంటారో లెక్క తేలాల్సి ఉన్నది. ఈ లోగ కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి, బిఆర్ఎస్ అలాగే ఈ ప్రాంతంలో ఉన్న సిపిఐ, బిఎస్పి లు అలాగే కొత్తగా వచ్చిన టిఆర్పి పార్టీలు ఇందులో ఎంతమందికి గాలం వేసి తమ వైపు లాక్కుంటారో అనే విషయం పై కూడా ఓటర్లు ఒక లుక్కు వేసి ఆసక్తిగా గమనిస్తున్నారు. బేర సారాలు అన్ని జిల్లాలతో పాటు ఈ జిల్లాలో కూడా మొదలు అయినట్లు వార్తలు గుప్పు మంటున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం

**భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ**






**నిర్మల్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఉదయం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను సమీక్షిస్తూ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగేందుకు చేపట్టవలసిన చర్యలపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు, చెక్‌పోస్టుల కార్యకలాపాల పర్యవేక్షణ, సున్నితమైన ప్రాంతాల గుర్తింపు, రూట్ మొబైల్ వాహనాల మానిటరింగ్ వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ప్రజలు భయాందోళనలేమీ లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోడానికి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఏవైనా అనుమానాస్పద కదలికలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు గమనించిన వెంటనే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, జిల్లాలో ఉన్న అందరూ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.


## ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ రవీందర్‌కు పరామర్శల వెల్లువ



**నిర్మల్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాకు చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్, టియుడబ్లుజె జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ ఇటీవల మోకాలి చిప్ప శస్త్రచికిత్స చేయించు కున్నారు. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించాలని చూడగ అప్పటికే జర్నలిస్ట్ రవీందర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి స్వస్థలమనైన నిర్మల్ పట్టణం చేరుకున్నారు. అనంతరం ఆదివారం అహ్మద్ ఇంతియాజ్ అలీ స్టేట్ కరెస్పాండంట్, ఇసాక్ అలీ ఇరువురు జర్నలిస్ట్ రవీందర్ ఇంటికి చేరుకొని యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సూచించిన ప్రకారం రెస్ట్ తీసుకోవాలని కోరారు. అలాగే వెంటనే కోలుకొని విధుల్లో చేరాలని అభిప్రాయ పడ్డారు.

## శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే





**బోథ్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్ కుమారుల కేషకండన కార్యక్రమం మండల కేంద్రంలోని అశోక్ రెడ్డి కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం





**బోథ్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రానికి చెందిన గుండు కొమరయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితిలో అనారోగ్య బాధితున్ని కుటుంబ సభ్యులు వార్ధా ఆసుపత్రికి ఆదివారం తీసుకెళ్తున్నారని సమాచారంతో కాంగ్రెస్ నాయకులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కుర్మే మహేందర్, గోర్ల రాజు యాదవ్, చట్ల ఉమేశ్, మెరుగు బోజన్న, అచుతానంద్ రెడ్డి, పాసుల చంటి, సాయన్నలు కలిసి కొమురయ్య కుటుంబానికి 8వేల ఆర్థిక సహాయం అందించి తమ మానవత్వ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఒక్కరోజు సహాయం మాత్రమే కాదు అని అవసరం అయితే భవిష్యత్తులో కూడా పూర్తి సహాయం అందించడానికి తమ సంసిద్ధతను వ్యక్తపరిచారు. ముఖ్యంగా మానవత్వం ముందు రాజకీయాలు చిన్నవే అని ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడినప్పుడే నిజమైన సేవ అని పేర్కొన్నారు.

## తిమ్మాపూర్ వంజరి సంఘ కార్యవర్గం ఏకగ్రీవం



**ఖానాపూర్ నవంబర్ 30(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ న్యూ వంజరి సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు సాడిగె రమణ రాజు ఉపాధ్యక్షులు ఆమంద రాజు కరిపే రాజారాం సాడిగే ప్రసాద్‌నవాత్ వేణుగోపాల్ కోశాధికారి: కాలేరి నాగభూషణం సహా కోశాధికారి దేవోజీ శంకర్ ప్రధాన కార్యదర్శి ధాత్రిక రాము గౌరవ అధ్యక్షులు: సాడిగె గంగరాజం మాట్టేరి గంగాధర్ ధాత్రిక లక్ష్మణ్ సహాయ కార్యదర్శులు : కరిపె రాజేందర్ సాడిగె నర్సింహారాజు కరిపె రాజ్ కమల్ కాలేరి రాజేశ్వర్‌ముఖ్య సలహాదారులు: సాడిగే బుచ్చన్న ముష్కరి రాకేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ఖానాపూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు అయిన తిమ్మాపూర్ వంజరి సంఘం అభివృద్ధికి కట్టుబడి ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని పలువురు అన్నారు.

## సేవలకు ప్రజల ఆదరణ గొప్ప

**రాష్ట్ర కమిషనర్ పోచయ్య**





**జన్నారం, నవంబర్ 30, (ప్రజా జ్యోతి) :** ఉద్యోగరీత్యా సేవలందించినందుకు ప్రజలు ఎంతో ఆదరిస్తారని హైదరాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ పోచయ్య అన్నారు. మండలంలోని కవ్వాల గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పని చేసి పదవీ విరమణ పొందిన నాసాని రమేష్ చందర్, దంపతులను ఆదివారం సాయంత్రం మేమొంటో అందజేసి, శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అతను తన ఉద్యోగరీత్యా మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ఎంతో సున్నితంగా ఉండి అధికారుల ఆదేశాలను పాటిస్తూ విధులు చక్కగా నిర్వర్తించారని ఆయన తెలిపారు. అతని సన్మాన సభకు ఇంతమంది రావడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణమూర్తి, ఎంఈఓ విజయ్ కుమార్, పలు పాఠశాల హెచ్ఎంలు, పాల్గొన్నారు.

## సేవ పురస్కారం అవార్డు అందుకున్న ముమ్మాటి జంగం సందీప్



**జన్నారం, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రానికి చెందిన ముమ్మాటి జంగం సందీప్ సేవ పురస్కార అవార్డును అందుకున్నారు. ఆదివారం రోజున హైదరాబాదులో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో పలు విభాగాలలో సేవా కార్యక్రమాలు చేసినందుకు, అలాగే దసరా నవరాత్రుల్లో పలు పూజా కార్యక్రమాల్లో సేవలందించినందుకు గాను జంగం సందీప్ ను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డు, ఎక్సలెన్స్ అవార్డు తో పాటు గోల్డెన్ నంది అవార్డుల ప్రశంసా పాత్రాన్ని మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి చేతుల మీదుగా మేమెంటో తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండడమే తన ఆకాంక్ష అని అన్నారు. సందీప్ కు పలువురు మండల వాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐకెపి ప్యాడి సెంటర్లపై అడిషనల్ కలెక్టర్ సందర్శన



**జైపూర్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** ఐకెపి ప్యాడి సెంటర్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ సందర్శించారు, జైపూర్ మండల పరిధిలోని గంగిపల్లి, శెట్టిపల్లి, కుందారం, నర్సింగాపూర్‌లో ఉన్న ఐకెపి ప్యాడి సెంటర్లను ఆదివారం అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, డిపిఎం (నాన్–ఫామ్)సారయ్య కలిసి పరిశీలించారు. సెంటర్లలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని, సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా, సెంటర్లు కూడా నష్టపోకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహణ జరగాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తేమ శాతం ప్రకారం అర్హులైన రైతుల ధాన్యం మాత్రమే పంపిణీ చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏపీఎం సంతోష్ కుమార్, సంబంధిత సీసీలు, సెంటర్ బుక్ కీపర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల గొంతు కోసిన రేవంత్ రెడ్డి

**– బీసీ జేఏసీ నాయకుడు రూపునర్ రమేశ్ విమర్శ**

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 30 ప్రజాజ్యోతి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని నమ్మించి చివరకు వారి గొంతు కోసినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించారని బీసీ జేఏసీ కొమరం భీం–ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ రూపునర్ రమేశ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిర్వహించిన 'బీసీల రాజకీయ యుద్ధభేరి' సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%లల% బీసీలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని, నిజంగా బీసీల సంక్షేమం పై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షంతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని రమేశ్ డిమాండ్ చేశారు. కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర ఫలితంగానే బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయకుండా ఎన్నికలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. బీసీల పేరుతో పదవులు అనుభవిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇప్పటికైనా తమ పదవులకు రాజీనామా చేసి బీసీలపై ప్రేమను నిరూపించాలని హెచ్చరించారు. లేదంటే బీసీల ఓటు బలం ఏంటో చూపించి, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా దిగ్బంధనాలు చేపడతామని ప్రకటించారు. "తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపింది బీసీలే. అదే స్ఫూర్తితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుంద"న్నారు రమేశ్. సభలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడి లవ్‌కుమార్, బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్ సహా జిల్లా బీసీ నాయకులు శెండే నాందేవ్, అరుణ్, కిరణ్, తరుణ్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**– చిట్యాల, వెంగ్వాపేట్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు**
**– నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యే విధంగా చర్యలు**
**– పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**



**నిర్మల్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఈరోజు నిర్మల్ రూరల్ ప్రాంతాల్లోని చిట్యాల, వెంగ్వాపేట్ గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు పరిస్థితులను స్వయంగా జిల్లా ఎస్పీ పరిశీలించారు. నామినేషన్ వేసే అప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, శాంతియుతమైన వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేవిధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ,రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎసి.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఎస్ఐ లింబాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 30 (ప్రజా జ్యోతి )

సిరిసిల్ల పట్టణంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సంగీత శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి బస్ స్టేషన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు సంగీత శ్రీనివాస్ చేత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగీతం శ్రీనివాస్ ను సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సంగీతం శ్రీనివాస్ కి అభినందనలు తెలియచేసారు యూత్ కాంగ్రెస్ నాయకుడిగా జిల్లా కాంగ్రెస్ నాయకులుగా పనిచేసారని చెప్పారు పరిశీలకులు ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎంపిక జరిగిందని చెప్పారు కరీంనగర్ కు మేడిపల్లి సత్యం ను నియమించామని చెప్పారు సర్పంచ్ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ధైర్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోటీ చేయాలన్నారు ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చెప్పాలన్నారు ఉచిత బస్సు ప్రయాణం,రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, నియోజకవర్గంకి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుంది ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తామని



అన్నారు,రైతు రుణమాఫీ ,రైతు భరోసా, వడ్లు కి బోనస్ అందిస్తుందన్నారుచేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందనారు 2009 లో ఎంపీ గా గెలిచినప్పుడు 5 నియోజకవర్గాల్లో మెజారిటీ వచ్చి ఇక్కడ రాలేదని అయిన ఇక్కడ జడ్పీటీసీ గెలిచామన్నారు సర్పంచ్ లు మనవారు అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు గెలవవచని చెప్పారు సిరిసిల్ల చేనేత వర్గానికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు ప్రాజెక్టులు ,రైతాంగానికి సంబంధించి అనేక కార్యక్రమాల గత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలేదన్నారు ,ఉద్యోగాలు ఇవ్వలేదు , డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదన్నారు మంచి వర్షాలు కురిసి ప్రాజెక్ట్ లు నిండితే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అంటున్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అందరినీ కలుపుకొని పోతూ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కూడా విజయం సాధించాలి జిల్లా మంత్రులుగా ,శ్రీధర్ బాబు ,అడ్లూరి ,విప్ ఆది శ్రీనివాస్ , ఇతర ఎమ్మెల్యేలు ఈ జిల్లాలో ఉన్నామని పార్టీని బలోపేతం చేసుకొని ఇక్కడ జెండా ఎగురవేద్దామన్నారు మన ప్రభుత్వం ద్వారా ఇక్కడ జరిగిన కార్యక్రమాలు పథకాలు ఇంటింటికి తిరిగి కాలికి బలంపం కట్టుకొని తిరగాలన్నారు సిరిసిల్ల చేనేత కార్మికుల బకాయిల తీర్చాం. వారికి చేతి నిండా పని కల్పించడానికి మహిళా సంఘాలకు చీరలు ఇక్కడే తయారు అయ్యాయిఅని చెప్పారు ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం అయ్యేందుకు మేమంతా మీకు అండగా ఉంటామని ఆది



శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు మిగతా జిల్లాల కంటే సిరిసిల్ల లో బలంగా ఉన్నామని చెప్పుకోవాలన్నారు మేము బలహీనంగా ఉన్నామని భావన నుండి బయటకు రావాలన్నారు సర్పంచ్,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలిని మన ప్రభుత్వంలో ఏం చేశామో చెప్పాలని బలహీన తత్వం నుండి బయటకు వచ్చి ధైర్యంగా కోట్లడాలన్నారు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి సంగీతం శ్రీనివాస్ పని చేయాలని అందరిని ఐక్యం చేసుకొని పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతరావు జిల్లా గ్రంథాల చైర్మన్ పుట్టినరోజులు చొప్పదండి ప్రకాష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప కాలుష్యం నాయకులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదంతో బతుకులు ఆగం....

- **కొండగట్టులో దుకాణ సముదాయానికి అగ్నిప్రమాదం**
- **కాళీ బూడిదైన ఆట వస్తువులు ,నిత్యవసర వస్తువులు**
- **కన్నీటి పర్యంతమవుతున్న అగ్ని ప్రమాద బాధితులు**

మల్యాల, నవంబర్ 30,( ప్రజా జ్యోతి): కొండగట్టు దిగువ ప్రాంతం అభయాంజనేయస్వామి విగ్రహం సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంతో సుమారు 30 దుకాణ సముదాయాల వరకు అగ్నికి ఆహుతి అయ్యాయి. జీవనోపాధి కోసం కొండగట్టుకు వలస వచ్చిన వ్యాపారులు ఆట వస్తువులు నిత్య సరుకులు అమ్మడానికి స్థలం కిరాయికి తీసుకొని ప్లాస్టిక్ కవర్లతో కంక బొంగులతో ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలలో నివాసం ఉంటూ వారి జీవనోపాధిని పొందుతున్నారు. శనివారం అర్ధరాత్రి షాక్ సర్క్యూట్ తో నిప్పురవ్వలు ఎగిసిపడి అగ్ని ప్రమాదం సంభవించడంతో వారి బతుకులు ఆగం అయ్యాయని అగ్ని ప్రమాద బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

-కాలి బూడిదైన ఆట వస్తువులు ,నిత్యవసర వస్తువులు

షాక్ సర్క్యూట్ తో ఎగిసిపడ్డ నిప్పు రవ్వలతో ఒక దుకాణం నుండి మరొక దుకాణానికి



మంటలు అంటుకున్నాయని ఘటన స్థలంలో ఉన్న స్థానికులు తెలిపారు. పాలిథిన్ కవర్లతో కంక బొంగులతో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయం కావడంతో మంటలు తక్కువ సమయంలోనే ఉధృత రూపం దాల్చాయి. చూస్తుండగానే లక్షలు వెచ్చించి అమ్మకానికి తెచ్చిన ఆట వస్తువులు, పూజా సామాగ్రి, తినుబండారాలు, వ్యాపారులు ఉపయోగించుకునే నిత్య అవసర వస్తువులు అగ్ని



మంటలలో కాళీ బూడిదయ్యాయి. సుమారు రెండు కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. ఘటన స్థలాన్ని జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, ట్రాన్స్ కో ఏడి మహేందర్ పరిశీలించి బాధితులను పరామర్శించారు.

-కన్నీటి పర్యంతమవుతున్న అగ్ని ప్రమాద బాధితులు

జీవనోపాధి కోసం కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు వచ్చి లక్షలు వెచ్చించి దుకాణాలను నిర్వహిస్తుంటే అగ్ని ప్రమాదం వల్ల తాము తీవ్ర స్థాయిలో నష్టపోయినట్లు కట్టుబట్టలు పిల్లలతో సహా రోడ్డు పాలు అయినామంటూ కన్నీటి పర్యంతం అవుతున్నారు. తమను అధికారులు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలంటూ వేడుకుంటున్నారు.

-ఆలస్యమైన ఫైర్ ఇంజన్

అగ్ని ప్రమాదం సంభవించగానే ఫైర్ ఇంజన్ కు స్థానికులు సమాచారం అందించారు. సమయానికి చేరుకునే పరిస్థితి లేకపోవడంతో కరీంనగర్ ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయడంతో గంటన్నర సమయం పట్టిందని ఆ లోపల మంటలు ఉగ్రరూపం దాల్చాయని సమయానికి వస్తే కొంత ఆస్తి నష్టం తగ్గేదని స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

- కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి ,స్థానిక ఎమ్మెల్యే

కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ,స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు మహిళా సంఘాల ద్వారా ఐదు లక్షల తక్షణ ఋణం అందించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధికారులకు సూచించారు. షాప్ దగ్నం అయిన వారికి ఉచిత కరెంటును సప్లై మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూచన మేరకు ఇస్తామన్నారు. వారికి తక్షణ సహాయంగా ప్రభుత్వం తరఫున 20వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు.

-అగ్ని ప్రమాదం పై బండి సంజయ్ ఆరా!

జగిత్యాల జిల్లా కొండగట్టు స్టేజీ సమీపంలో అగ్ని ప్రమాదంవల్ల పలు షాపులు దగ్దమవడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. చత్తీష్ ఘడ్ లోని రాయపూర్ లో డీజీపీల సదస్సులో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాచారం తెలిసిన వెంటనే జగిత్యాల జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు. ఫైర్ సిబ్బంది వెళ్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. బాధితులకు అండగా ఉండాలని



కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ సూచించారు.

-బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది- మంత్రి పొన్నం ప్రభాకర్

కొండగట్టులో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘటన పై జగిత్యాల జిల్లా కలెక్టర్ తో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పర్యటించాలని ఆదేశించారు. రోడ్డుపై ఉన్న బొమ్మల దుకాణాలలో అగ్ని ప్రమాదం సంభవించిందని ,అగ్ని ప్రమాదం అర్ధరాతి జరగడం వల్ల ప్రాణాపాయం తప్పిందని షాపులు దగ్ధం అవడం వల్ల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఖాన్ పుర లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో సితార హాస్పిటల్ సౌజన్యంతో మహమ్మద్ జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా





వైద్య శిబిరాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య సమస్యలు ఉంటే బయటపడే అవకాశం ఉంటుందని మొదటి దశలోనే రోగ నిర్ధారణ జరుగుతే మందుల ద్వారా ఆరోగ్య సమస్యను పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా శిబిరంలో 350 మందికి పైగా హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు తీసుకొని వెళ్లారు. ఈ వైద్య శిబిరం సితార హాస్పిటల్ ఎండి డాక్టర్ జాదవ్ రాజ్ కుమార్, డాక్టర్ వెంకట్ భరద్వాజ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్,ముఫ్తీ మహమ్మద్ అలీమొద్దిన్,ఎంఎ కరీం ఖాద్రి,మహమ్మద్ రఫీక్, సయ్యద్ మాజిద్ ఫజల్,ఎంఎ ముజీబ్,జీడి రమేష్,షెహన్వా,శబానా మహమ్మద్, మసూమ్ ఖాన్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, నవంబర్ -30

కరీంనగర్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు





గమనించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామనివెల్లడించారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి సప్త విశంతి వార్షికోత్సవం కల్యాణం

జగిత్యాల రూరల్, నవంబర్30, ప్రజాజ్యోతి

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్తవింశతి వార్షికోత్సవ కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ సప్తవింశతి వార్షికోత్సవ కళ్యాణంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్





పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మణ్ నాయకులు శేఖర్ రెడ్డి శ్రీనివాస్ జయ వర్ధన్ రెడ్డి రాజ్ రెడ్డి అభి రెడ్డి ఉదయ్ శ్రీకర్ మహేష్ వినీత్ జనార్ధన్ రెడ్డి వినీల్ హరీష్ రాకేష్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకున్నే ఎన్నుకుందాం

జగిత్యాల టౌన్, నవంబర్ 30,ప్రజాజ్యోతి

జగిత్యాల ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామం పై పట్టు ఉండి గ్రామ సమస్యల పై పూర్తి అవగాహన ఉన్న అభివృద్ధి చేసే నాయకున్నే గెలిపించుకోవాలని అని అన్నారు. గ్రామం అభివృద్ధి



చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది కావున ప్రతి ఒక్కరు నిజాయితీగా ఓటు హక్కును వినించుకోవాలి ప్రపంచ గతిని మార్చగల శక్తి ఒక్క 'ఓటు'కే ఉన్నది. అలాంటి ఆయుధాన్ని వృథా చేసుకోవడం, లేదా ప్రలోభాలకు గురై అమ్ముకోవడం వంటివి చేయడం రాజ్యాంగ విరుద్ధం. ఒక వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తించి, వ్యవస్థ మార్పునకు నాంది పలుకుతుంది ఓటు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ వంతు కర్తవ్యంతో ఉన్నత నాయకులను ఎన్నుకొనే విధానం ఎన్నిక. కాబట్టి ప్రతి పౌరుడు తమ ఓటును వినియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన కన్న కలలు నెరవేరుతాయి. పురుషులతో పాటు మహిళలకూ సమాన ఓటు హక్కును కల్పించిన మహానేత అంబేద్కర్. 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.

# అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ

**- డ్రగ్స్,గంజాయి నిర్మూలనే లక్ష్యంగా క్రికెట్ టోర్నమెంట్**

**- యువతకు పోలీసుల సందేశం**

కోరుట్ల నవంబర్ 30 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణంలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే కాకుండా, సమాజంలో వేగంగా పెరుగుతున్న డ్రగ్స్,గంజాయి వ్యసనం నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచేందుకు క్రీడలే ఉత్తమ మార్గం అన్నారు. ఎస్సై చిరంజీవి మాట్లాడుతూడ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని,ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లు యువతను ఆరోగ్యకర దిశగా నడిపిస్తాయని,సమాజంలో డ్రగ్ దందాను నిర్మూలించేందుకు పోలీసు శాఖ కఠినంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని,క్రీడలు శారీరక మానసిక వికాసానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

- డ్రగ్స్ ఫ్రీ కోరుట్ల లక్ష్యంగాల టోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణ

ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను పూర్తిగా డ్రగ్స్



అవగాహనపై కేంద్రంగా రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి మ్యాచ్ ప్రారంభానికి ముందు యువతకు డ్రగ్స్ ప్రమాదాలు,గంజాయి వ్యసనం,దుష్ప్రభావాలు,కుటుంబాలపై,పడే భారం,పోలీసుల సహాయక సేవలు ఇలాంటి అంశాలపై సందేశాలు అందించనున్నారు.

- క్రీడల ద్వారా సామాజిక మార్పు నిర్వాహకుల లక్ష్యం

ఈ సందర్భంగా అజర్ భాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మన పట్టణానికి దగ్గర పడకూడదు. క్రీడలు, ఆరోగ్యం, స్నేహం మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడం మా ఉద్దేశ్యం. అజార్ బాయ్ ట్రోఫీ దీనికి ఒక ప్రారంభం మాత్రమే అని పేర్కొన్నారు.

- క్రికెట్ జట్టులు భారీగా పాల్గొనే అవకాశం

డిసెంబర్ నెలలోనే జరగనున్న అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమ్ రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయి. వేరే రాష్ట్రాల నుండి జిల్లాల నుండి, పరిసర గ్రామాల యువత ఈ టోర్నమెంట్‌ను ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అక్బరుద్దీన్, ప్రజా జ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ, రిజ్వాన్,అర్షత్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

## నాగారం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్



**హసన్‌పర్తి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం నాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా చందరాజు లావణ్య-సంతోష్ నామినేషన్ వేశారు. ఎమ్మెల్యే నాగరాజు ఆశీర్వాదంతో, మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు స్థానిక ఎన్నికల్లో ఐక్యంగా నిలిచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవల కోసం కాంగ్రెస్ అభ్యర్థులు ముందుండి పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగేళ్లపల్లి తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షులు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బండారి మొగిలి, సీనియర్ నాయకులు దేవేందర్, బుర్ర వెంకటేశ్వర్లు, మీకుల రాజయ్య, భాస్కర్, శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, టీడీపీ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

– గులాబి కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**ఆత్మకూరు, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్, టీడీపీ పార్టీల నుండి ముఖ్య నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. గులాబి కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాకప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భారాసలో చేరిన వారిలో టీడీపీ మండల అధ్యక్షులు గోనె మధుకర్, కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు అన్నం రాజు, నాయకులు అన్నం మొగిలి, నామాని యాదగిరి, మారేడుగొండ సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ సర్పంచ్ సావు రాజేశ్వర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాయరాకుల రవీందర్, కార్యదర్శి మోతే రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ నాగనబోయిన సాంబయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ లకిడే శివరామ్, యూత్ నాయకులు వేల్పుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుర్ల పరామర్శ



**పరకాల, నవంబర్ 30, (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరు కొత్తపల్లి మండలం చిన్నకోడేపాక గ్రామానికి చెందిన పెరుమళ్ళ చక్రపాణి తల్లి అకాల మరణం చెందిన విషయం తెలుసుకుని చక్రపాణిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారి వెంట జెండా రాజేష్, జూపాక భాస్కర్, బొమ్మరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత గ్రంథాలతో దేవాలయాల చరిత్ర తెలుసుకోవచ్చు

త్రైత సిద్ధాంతం భగవద్గీత గురించి ప్రచారం చేస్తున్న హుజూరాబాద్ కమిటీ సభ్యులు






**పరకాల నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక చక్రవర్తి శతాధిక గ్రంథకర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్యమైన ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంతం భగవద్గీత ఆధ్యాత్మిక వాటి అను బంధ గ్రంథాలను ఇంటింటికి జ్ఞాన ప్రచారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, త్రైత సిద్ధాంత ఆధ్యా త్మిక గ్రంథాల ద్వారా దేవాలయంలో యొక్క నిజ అర్థం తెలియజేయ బడుతుందని ఏడు గోపురాలు ఏడు ద్వారాలు ధ్వజస్తంభం. గంట. ప్రదక్షణాలకు సంబంధించిన రహస్య జ్ఞానం తెలుపబడుతుందని ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షుడు అన్నారు. శరీరం దేవాలయం అయితే అందులో ఉన్న ఆత్మను దేవుడుగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానమని వారు తెలియజేశారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం తెలియజేస్తుందని ప్రతి ఒక్కరూ కర్మయోగము విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, రవీందర్ రెడ్డి, నరేష్, గోపికృష్ణ, వంశీకృష్ణ, రామస్వామి, శివ సాయి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, శ్రీదేవి, పద్మ, ప్రియాంక, రాధిక, సుమలత, ఆశ్రిత, అద్వితీయ, నక్షత్ర, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హసన్‌పర్తి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** రెండో విడతగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హసన్‌పర్తి మండలంలోని సీతంపేట, నాగారం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. సీతంపేటలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ఎలా జరుగుతుందో అధికారులు వివరాలను కలెక్టర్‌కు తెలిపారు. ప్రతి గ్రామానికి సంబంధించిన నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న చర్యలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని, హెల్ప్‌డెస్క్ ద్వారా అభ్యర్థులకు అవసరమైన వివరాలు అందించాలని సూచించారు. నామినేషన్ల కోసం తగిన కౌంటర్లు ఉండేలా చూడాలని, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులంతా తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించాలన్నారు. తదుపరి ప్రమాదాలు లేకుండా, ఏ అవాంఛనీయ పరిస్థితి తలెత్తకుండా పూర్తి పారదర్శకంగా నామినేషన్ స్వీకరణ జరగాలని ఆమె ఆదేశించారు. అనంతరం నాగారం క్లస్టర్ కార్యాలయంలో ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రవి, ఎంపీడీవో సుమనవాణి, తహసిల్దార్ కిరణ్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికీ దోహదపడుతాయి

ఎమ్మెల్యే నాగరాజు





**హసన్‌పర్తి, నవంబర్ 30(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం భీమారం ప్రాంతంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి రాకెట్లు ఊపుతూ సరదాగా ఆటల్లో పాల్గొని వారి ఉత్సాహాన్ని పెంపొందించారు. అనంతరం బ్యాడ్మింటన్ కోచ్ శీలం నరేందర్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూః క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికీ దోహదం చేస్తాయని, గెలుపు%--%ఓటములు సహజం కాబట్టి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, హనుమకొండలో రాష్ట్రంలోనే నాల్గవ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవాంజీకి ప్రభుత్వం కోటి రూపాయల ప్రోత్సాహకం అందించిందని తెలిపారు. తాను కూడా క్రీడాకారుడినేనని, వర్ధన్నపేటలో క్రీడా రంగ బలోపేతానికి కృషి చేస్తున్నానని చెప్పారు. యువత మత్తులను వదిలి మైదానాలకు చేరాలని, క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే హసన్‌పర్తి ప్రాంతంలో ఇండోర్ స్టేడియం నెలకొల్పేందుకు చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధభేరి సభకు బయలుదేరిన బీసీ నాయకులు

– జెండా ఊపి ప్రారంభించిన వరంగల్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30, (ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న 'బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభ'కు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో బీసీలు తరలివెళ్లారు. హన్మకొండ నక్కలగుట్ట, హరిత హోటల్ వద్ద చేరిన వాహనాలకు బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జెండా ఊపి ర్యాలీకి ప్రారంభం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీల వాటా 23% నుంచి 17%కు తగ్గించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికలకు ముందు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలుకాలేదని ఆయన విమర్శించారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన 42% రిజర్వేషన్ జీఓ సంఖ్య 9 ప్రకారంఃసర్పంచ్ స్థానాల కేటాయింపులో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 42% వాటా కట్టబెట్టాలని, లేనిపక్షంలో బీసీ జేఏసీ అన్ని పార్టీలపై తిరుగుబావుట ఎగురవేసే కుట్ర పన్నుతుందని వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, తమ్మేలా శోభరాణి, మాదం పద్మజా దేవి, భీమగాని యాదగిరి గౌడ్, మడిశెట్టి నాగరాజు, తేళ్ల కిషోర్, సుగుణ, గొట్టే మహేందర్, చాగంటి రమేష్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

– న్యూరో ఫిజీషియన్ డాక్టర్ అమృత్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి






**నర్సంపేట నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** గ్రీన్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మూర్ఛ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూరో ఫిజీషియన్ డాక్టర్ అమృత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ రోగికి మూర్ఛ వ్యాధి వచ్చినప్పుడు దగ్గరలో ఎలాంటి వస్తువులు ఉంచకూడదు అని చేతిలో ఇనప వస్తువులు పెట్టకూడదని అన్నారు. రోగికి మూర్ఛ వచ్చినప్పుడు మెదడు తన కంట్రోల్ లో ఉండదని అలాంటి అప్పుడు ఆ వస్తువులతో తనకు హాని జరగవచ్చు కావున ఏలాంటి వస్తువులు దగ్గర ఉంచకూడదన్నారు. మూర్ఛ వచ్చి తను స్పృహలోకి వచ్చాక వెంటనే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. బిపి కోసం మందులు వాడుతున్న రోగి డాక్టర్ ను సంప్రదించకుండా బీపీ కంట్రోల్ లో ఉందని మాత్రలు వేసుకోవడం మానొద్దని అన్నారు. మూర్ఛ రోగి సమయానికి వైద్యం అందుకోలేకపోతే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి మందగించడం నరాలు సచ్చుపడిపోవడం పక్షవాతం లాంటి జబ్బులకు గురవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు హాస్పిటల్ డైరెక్టర్లు గోనే యువరాజు బిరం నాగిరెడ్డి అనంతగిరి రవి వారి పి ఆర్ ఓ లు రవి రెడ్డి బాలకృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## "ఊరి కోసం నేను సేవ చేస్తా.. ఆశీర్వదించండి"

– అలియాబాద్ సర్పంచ్ అభ్యర్థి సనత్‌కుమార్ పటేల్



**పరకాల, నవంబర్ 30, (ప్రజాజ్యోతి) :** అలియాబాద్ గ్రామానికి సేవ చేయాలని సంకల్పించిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి శాతరాశి సనత్‌కుమార్ పటేల్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. కామరెడ్డిపల్లి క్లస్టర్ కార్యాలయంలో ఆయన నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సనత్‌కుమార్ పటేల్ మాట్లాడుతూ.. "ఊరి అభివృద్ధే నా లక్ష్యం. ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉండి సమస్యలు విని పరిష్కరించే నాయకత్వాన్ని మీ ముందు పెడుతున్నాను. మన అలియాబాద్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మీ అందరి సహాయ సహకారాలతో సమష్టిగా ముందుకెళ్దాం" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, సహకారం తమ విజయాన్ని అందిస్తుందని అభ్యర్థించారు. గ్రామ ప్రజల మద్దతు తెలుపుతూ అభినందనలు తెలిపి విజయాశీస్సులు అందించారు.

## డిసెంబర్ 3న బివిపి విద్యావికాస్ ఉపకార వేతనాలు



**వరంగల్ సిటీ, నవంబర్ 30(ప్రజాజ్యోతి) :** భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న సింగిల్ పేరెంట్ పిల్లలకు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు శాఖ అధ్యక్షుడు డా. సుధీర్ కుమార్ తెలిపారు. ఆదివారం హంటర్ రోడ్ నందిహిల్స్ కాలనీ లోని బివిపి కార్యాలయంలో బివిపి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్, హైద్రాబాద్ వారి సౌజన్యంతో విద్యా వికాస్ స్కాలర్షిప్ 2025 పేరిట ఒక్కొక్కరికి రూ. ఐదు వేల చొప్పున 15 మంది (తండ్రి లేని) విద్యార్థులకు నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అట్టి కార్యక్రమాన్ని హన్మకొండ లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో నిర్వహిస్తున్నట్లు, విదార్థులు తమ కుటుంబసభ్యులతో హాజరుకావాలని అన్నారు. అంతకుముందు బివిపి ప్రధాన కార్యదర్శి కె సత్యనారయణ గత ఆరునెలలుగా నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కార్యదర్శి బి. వెంకట్ రెడ్డి, బివిపి బాధ్యులు ఎం. సంతోష్ రెడ్డి, జయపాల్ రెడ్డి, బిఎన్ రెడ్డి, విసి రామారావు వివేకానంద ప్రసాద్, ఎం దామోదర్, రత్నమంజుల, స్నిగ్ధ, ప్రొఫెసర్ క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సన్మానం



**వరంగల్ సిటీ, నవంబర్ 30(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించిన జిల్లా యోగాసన ఛాంపియన్షిప్ లో గెలుపొందిన 20 మంది విద్యార్థులను స్టేట్ లెవెల్ ఇంటర్ డిస్టిక్ యోగాసనా ఛాంపియన్షిప్ కు పంపగా అక్కడ 6గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ యోగాసన ఛాంపియన్షిప్ కు ఎంపిక అయ్యారని వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త లయన్ శేర్ల అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్లలో డిసెంబర్ 27,28,29 తేదీలలో నేషనల్ లెవెల్ యోగాసనా సెలక్షన్స్ నిర్వహించబడుతాయని తెలిపారు. అయితే రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను ప్రెసిడెంట్ శేర్ల అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ సోమ్రాజ్‌లు ఆదివారం రంగశాయిపేటలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ సాయికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన బీసీ శ్రేణులు

– బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు బీసీ జేఏసీ బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల నుండి మూడు కార్లు, ఒక బస్సులో 60 మంది బీసీ నాయకులు, మహిళలు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు మంచోజు సత్యనారాయణ, నర్సంపేట పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ సంఘం నాయకులు మద్దెల కొమురయ్య యాదవ్, చెన్నూరి స్వామి ముదిరాజ్, మరాటి కట్టయ్య, ఉప్పరి స్వామి ముదిరాజ్, అమ్మ రమేష్, నిమ్మనబోయిన ప్రభాకర్ ముదిరాజ్, అఖిల్, ఎంగళ సరోజన దూదిమట్ల కొమురుమల్లు, చుంచు స్వరూప,బయ్య స్వర్ణ, మాటేటి శైలజ, అంకాల సుజాత, నాగెల్లి సులోచన, శారద, స్పందనలతో పాటు బీసీ సంఘం నాయకులు తరలి వెళ్లారు.

## స్కూల్ వ్యాన్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

– అఖిలపక్ష పార్టీలు, విద్యార్థి యువజన సంఘాల డిమాండ్

– ఒక రోజు సమ్మెకు పిలుపునిచ్చిన స్కూల్ వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ .



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, నవంబర్ 30 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ది కాకతీయ ప్రవేట్ స్కూల్స్ బ్రాండ్ డ్రైవర్స్ మరియు క్లీనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ కాంగ్రెస్ బిజెపి డి.ఎస్.పి టిఆర్‌పి ఏఐటీయూసీ విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోతుకు.ప్రవీణ్ కుమార్, పీప్పాల రాజేందర్, గీసా సంపత్, క్యాథరాజు సతీష్,కొత్తూరి రవీందర్, రవి పటేల్,వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్,మట్టేవాడ సురేష్ లు హాజరై మాట్లాడుతు ది కాకతీయ స్కూల్ వ్యాన్ డ్రైవర్ క్లీనర్ అసోసియేషన్ మూడు డిమాండ్లు డ్రైవర్ వేతనం 20వేల రూపాయలు, క్లీనర్ వేతనం పదివేల రూపాయలు, 12 నెలల జీతం చెల్లించాలని ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్లతో ప్రవేట్ స్కూల్ యాజమాన్యం (ట్రస్మా)ముందు తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క డిమాండ్ కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ప్రతి సంవత్సరం స్కూల్ ఫీజులు పెంచుకుంటూ పోతూ యాజమాన్యం లాభాలలో ఉన్నప్పటికీ డ్రైవర్లకు, క్లీనర్లకు జీతాలు పెంచకపోవడం చాలా దారుణమని అన్నారు. వెంటనే వీరి డిమాండ్ నెరవేర్చకపోతే ఒకరోజు సమ్మెకు పులుపునివ్వడం జరిగిందని ఆ సమ్మెకు అన్ని రాజకీయ విద్యార్థి యువజన సంఘాలు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ది కాకతీయ ప్రవేట్ స్కూల్ వ్యాన్స్, క్లీనర్ అసోసియేషన్ నాయకులు నాతరి ప్రదీప్,పువ్వాడ రాంబాబు, జైద నర్సింగ్,మీసాల శ్రీనివాస్, జైద మధు, బొల్లపల్లి అశోక్, ఓరిగంటి కిరణ్,ఎండి షఫీ, నేలి మొగిలి, దుబ్బాక సందీప్ తదితరులు వందమంది పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చు కత్తి మీద సామే: పార్టీలకు సవాల్‌గా మారిన ఎన్నికలు

**మోర్తాడ్ నవంబర్ 30(ప్రజా జ్యోతి)** మోర్తాడ్‌లో మూడో విడతలో ఎన్నికలు ఉండటంతో ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఎక్కువ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులకు ఈ ఎన్నికలు కత్తి మీద సాములా పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ సమయం ఉండటం ప్రచారానికి కలిసి వచ్చే అవకాశం ఉన్నప్పటికీని చేతి చమురు కారిపోతుండటం ఇబ్బందిగా తయారియింది. మేజర్ గ్రామ పంచాయతీలలోని పదవులు ప్రధాన పార్టీలకు ప్రతిష్టగా మారడం కూడ అభ్యర్థుల పాలిట ఖర్చుల భారానికి కారణం అవుతోంది. అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షం తెరాసతో పాటు బాజపా కూడ ఈ సారి తమ సత్తాను చూపేందుకు సిద్ధం అవుతున్నాయి. పార్టీలకు సర్పంచ్ ఎన్నికలకు సంబంధం లేకపోయినప్పటికిని తమ పార్టీ వారే ఆయా స్థానాల్లో వుండాలనే పట్టు నాయకుల్లో కనిపిస్తుంది. తరువాత జరిగే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలతో పాటు ఎమ్మెల్యే ఎన్నికల వరకు కూడ దూర ఆలోచన చేస్తుండటంతో ఆయా పార్టీలు సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంటున్నట్టు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. డివిజన్ పరిధిలో బాల్కొండ ఆర్మూర్ నియోజకవర్గాలు వున్నాయి. ప్రస్తుతం ఆర్మూర్ బీజేపీ ప్రాతినిధ్యం కాగ బాల్కొండ తెరాస ఆదినంలో వుంది. బాల్కొండ లో తెరాస కాంగ్రెస్ రెండు పార్టీలు నువ్వా నేనా అన్నట్టు పోటీ పడుతున్నాయి. తరువాత రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల కోసం ఇప్పటినుండే రంగస్థలం సిద్ధం చేయనుకుంటున్నాయి. ఏ అవకాశం వచ్చిన తమ ఆధిపత్యం చాటుకునేందుకు అన్ని అవకాశాలని సద్వినియోగం చేసుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితులలో సర్పంచ్ ఎన్నికలు రావడం వారికి కలిసి వచ్చిన అవకాశంగానే విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మేజర్ గ్రామ పంచాయతీల సంఖ్య చాలా ఎక్కువ అనే చెప్పవచ్చు. కొత్త మండలాలు కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడ్డ కూడ పాత నియోజకవర్గం లెక్కలే ఇప్పటికి అంచనాలకు హేతువవుతోంది. మోర్తాడ్ ఎర్గట్ల కమ్మరపల్లి భీంగల్ వేల్పూర్ బాల్కొండ గ్రామాల్లో ఆధిపత్యం వస్తే తమ బలం చాటుకున్నట్లే అన్న దీమా నాయకుల్లో కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితులు సర్పంచ్ అభ్యర్థులకు సవాల్ గా మారుతోంది. గత ఎన్నికలలో ఖర్చు తడిసి మొపేడైన విషయం బహిరంగ రహస్యమే. ఈసారి ఎన్నికల కమీషన్ అభ్యర్థుల ఖర్చుల విషయంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టడంతో దానిని తట్టుకుంటూ ప్రచారం చేయడం అభ్యర్థులకు కత్తి మీద సామే. దీనికి తోడు కుల సంఘాలను మచ్చిక చేసుకోవడం యువజన సంఘాలను వెంట పెట్టుకోవడమంటే మాటలు కాదు. నిజానికి గత విడత ఎన్నికలను గమనించిన ఆశవాహులు ఈసారి ఆ స్థాయిలో ఖర్చు లు పెట్టలేమంటూ ఈ పాటికే కొంత వెనుకడుగు వేసినట్టు ప్రచారం జరుగుతోంది. డిసెంబర్ మూడు నుండి మూడో విడత ఎన్నికలు జరుగనుండటంతో నామినేషన్ రోజే సత్తా చూపిస్తే సగం విజయం సాధించినట్టేననే భావనకు పలువురు అభ్యర్థులు వచ్చినట్టు వినికిడి. ప్రధాన నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. 17 న ఎన్నికలు ఉన్నప్పటికీని ఇప్పటి నుండే సదరు అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. సంఘాల వారిగా కలిసి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మండల కేంద్రాలలో ఈ తతంగం జోరుగా సాగుతోంది. మిగతా గ్రామాల్లోను పరిస్థితులు తక్కువగా ఏమి లేవు. ఇప్పటికే పార్టీలు జోరుగా సాగుతున్నాయి. ఎన్నికల ఖర్చులు నామినేషన్ నుండి ఎన్నికల వరకు లెక్కలోకి వస్తున్న నేపథ్యంలో ఆ భారం కనబడనీయకుండా అంతకు ముందే మచ్చిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. అందుకే చాలా గ్రామాలలో విందుల ప్రసహనం జోరుగా సాగుతున్నట్టు కనిపిస్తుంది. తనకే అండగా వుండాలని ఆయా సంఘాలను సదరు అభ్యర్థులు ఇప్పటినుండే ప్రచారం చేసుకుంటున్నట్టు కనిపిస్తుంది.

**ఖర్చులు ఇంతే**

ఇదిలా వుండగా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల ఖర్చులు ఇలా వున్నాయి. 5 వేలకు ఎక్కువగా జనాభ వున్న గ్రామంలో సర్పంచ్ మూడు లక్షలు వార్డు సభ్యుడు 50 వేల రూపాయలు, అంతకు తక్కువగా వున్న గ్రామాల్లో సర్పంచ్ రెండున్నర లక్షలు వార్డు సభ్యులు ముప్పై వేల రూపాయలు మాత్రమే ఖర్చు చేయాలి. ప్రస్తుత పరిస్థితులలో పెరిగిన ధరలు చూస్తే ఈ ఖర్చులు ఒక లెక్కలోకే రాకపోవచ్చని నిపుణులు అంటున్నారు. ఈ లెక్కన ఎన్నికలలో పాల్గొనడం గెలువడం అంటే అభ్యర్థుల జేబులు నిండుగా వుండాల్సిందేననే భావన స్పష్టంగా తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికిని మూడు పార్టీలు కూడ సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకోవడం అభ్యర్థులకు పెద్ద సవాల గానే కనిపిస్తుంది. ఇప్పటికే అనుచర వర్గాలు అభ్యర్థుల వెంట భారీగానే కనిపించడమంటే ఏ మేరకు సన్నాహాలు నడుస్తున్నాయో అంచనా వేయవచ్చు. అధినేతలు కూడ అభ్యర్థుల విషయంలో ఖచ్చితత్వంగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చాలా మంది ఆశావాహులు కూడ ఈ సారి తమ అదృష్టం పరిశీలించుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. తమకు ఏ పార్టీ తో సంబంధం లేదని గ్రామ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తామని ఇప్పటికే ప్రచారం ప్రారంభం చేసేసారు. మొత్తానికి గ్రామాలల్లో ఎన్నికల వేడి రోజురోజుకి రాజుకుంటున్నది.

## మున్నూరు కాపు సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కమ్మర్‌పల్లి నవంబర్ 30,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన మున్నూర్ కాపు సంఘ సభ్యులు దాదాపు 50 మంది ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టిలో చేరారు. వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ గారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ బుచన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్‌లో మొదటి రోజు ప్రశాంతం

– ధర్పల్లి మండల కేంద్రంలో సర్పంచ్‌గా వార్డు మెంబర్లుగా స్థానిక ఎ నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు ప్రశాంతం





**ధర్పల్లి: నవంబర్ /(ప్రజా జ్యోతి)** ధర్పల్లి సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నిక కొరకు రెండో విడత ఎన్నికల కార్యక్రమంలో దర్పల్లో మొదటి రోజు నామినేషన్లు సర్పంచ్ గా నలుగురు, వార్డ్ మెంబర్గా నలుగురు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు అభ్యర్థుల వెంబడి బలపరిచే వ్యక్తులు ఇద్దరు మాత్రమే అనుమతి ఉండడం ఈరోజు ఆదివారం కాబట్టి ఇంకా ఉత్సాహంగా పాల్గొనలేదు అందరూ రేపు సోమవారం చాలా మంది నామినేషన్లు వేయడానికి వస్తారని అధికారులు అనుకుంటున్నారు. ఈరోజు ధర్పల్లి సర్పంచ్ అభ్యర్థులు చెలిమెల (జెసిబి) శ్రీనివాస్, చాట్ల ప్రణీత్, కరక గంగారెడ్డి, మాదాసు మధు, నామినేషన్లు దాఖలు చేయడం అయినది వార్డ్ మెంబర్ల కొరకు రెబ్బ శ్రవన్ పదో వార్డ్, పిండ మమత రెండో వార్డ్, ,శిరస్సు రాకేష్ మూడో వార్డు, పాలెం గణేష్, ఏడో వార్డ్ , నామినేషన్లు వేయడం జరిగింది. ఈ రోజు నామినేషన్ల స్వీకరణ రోజు నా ప్రజలందరూ అభ్యర్థులు మాకు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు అని పోలీసులు తెలుపుతున్నారు.

## సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన లోకాని గంగామణి

– గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను






**ఇందల్వాయి, నవంబర్ 30, ( ప్రజా జ్యోతి న్యూస్):** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన. లోకని గంగమణి %ఒ/శీ% ఎల్ గంగారాం నేడు నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ కార్యాలయం నామినేషన్ సమర్పించిన సమయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ ప్రముఖులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడారు గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రజలతో కలిసి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య రహదారి సి సి డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆమె అన్నారు. నాపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గంగామణి %ఒ/శీ%,ఎల్.గంగారాం సేవా భావం కలిగిన వ్యక్తి అని గ్రామానికి మంచి నాయకుడిగా ఉంటారని ప్రజలు పేర్కొన్నారు. ఈ నామినేషన్తో గ్రామలో ఎన్నికల వేడి మరింత పెరిగిందని అని గ్రామస్తులు పేర్కొన్నారు. మరి కొంతమంది అభ్యర్థులు కూడా పోటికి దిగే అవకాశం ఉన్నందున ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని గ్రామంలో ఎవరు అభివృద్ధికి చేస్తారో వారికే ప్రజలు పట్టం కట్టాలన్నారు అన్నారు. మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థి గా లోకని గంగమని నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామ రాజకీయాలకు కొత్త ఉత్తేజాన్ని తీసుకొచ్చిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో 6 నెలల్లో మొత్తం 352 ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమీషనర్

– సత్వర చర్యలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ – ఫిర్యాదుదారుల మన్ననలు పొ%శీ%దుతున్న పోలీస్ ప్రజావాణి










**నిజాంబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)** గత 6 నెలల నుండి నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సోమవార%శీ% ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరుగుతుంది.అట్టి ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్నివినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్టప్రకారంపరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.ప్రధానంగా కుటుంబ, భూ సమస్య, భార్య-భర్త ల, ఇంటి నిర్మాణం తగదాలు మరియు వివిధ ఫిర్యాదు లను ఆరు నెలల్లో మొత్తం 352 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.

## వరి పంటలపై శాస్త్రవేత్తలచే రైతు శిక్షణ






**నిజామాబాద్ నవంబర్, 30 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో కోరమండల్ మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో ఈ సోమవారం డిసెంబర్ 1 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు వరి పంట పై శాస్త్రవేత్తలచే రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంట ఉత్పత్తి పెంపు చిట్కాలు, కీటక మరియు తెగులు నియంత్రణ వంటి అంశాలపై విలువైన సమాచారం అందిస్తారు. కావున రైతు మిత్రులందరూ మన గ్రోమోర్ కేంద్రానికి విచ్చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వ్యవసాయానికి మరింత లాభదాయక మార్గాలను తెలుసుకోవాలని కోరుతున్నారు.

## దుర్గా వైన్స్‌లో చోరీ

బిలక్షన్నర రూపాయలు ఎత్తుకెళ్లిన దొంగలు

**ఇందల్వాయి నవంబర్ 30( ప్రజాజ్యోతి న్యూస్)** ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంలో గల దుర్గా వైన్స్ లో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వైన్స్ తాళాలు పగలగొట్టి లక్షన్నర రూపాయల సొత్తును దొంగలించారని ఇందల్వాయి ఎస్ ఐ సందీప్ తెలిపారు, ఈ మేరకు ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి వైన్స్ కు వేసిన తాలాన్ని తీసి సులభంగా లోనికి దూరి కౌంటర్లో గల లక్ష 50 వేల రూపాయల నగదును దొంగలించారని



వైన్స్ యజమాని ధర్పల్లి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు, అలాగే సుమారు 20 క్వార్టర్ సీసలను సైతం దొంగలించారని ఆయన అన్నారు, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సందీప్ తెలిపారు, సీసీ కెమెరాల్లో దొంగల చాయచిత్రాలు రికార్డ్ అయ్యాయని ఎస్ఐ సందీప్ తెలిపారు, సీసీ కెమెరాలు రికార్డులు ఆధారంగా అతి త్వరలో కేసును చేయిస్తామన్నారు, నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని ఎస్సై సందీప్ అన్నారు.

## 13 మంది సర్పంచ్ అభ్యర్థులుగా 7 వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు

**ఇందల్వాయి,నవంబర్ 30, ( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎన్నికల సందడి నెలకొంది మొదటి రోజున పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ దాఖాలు చేసారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో మొదటి రోజు గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొత్తం 13 మంది సర్పంచ్ అభ్యర్థులు గా 7 వార్డ్ మెంబరు పదవులకు అభ్యర్థులుగా తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉదయం నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అభ్యర్థుల వారి కుటుంబ సభ్యులు మద్దతుదారులు గ్రామస్తులతో సందడి నెలకొంది. అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి కార్యాలయం లో నామినేషన్ పత్రాలు దాఖాలు చేశారు. అధికారుల పర్యవేక్షణలో నామినేషన్ల స్వీకరణ పరిశీలన ప్రక్రియ జరిగింది. పంచాయతీ కార్యదర్శి ఎన్నికల అధికారులు అభ్యర్థి పత్రాలను వరుసగా స్వీకరించి నమోదు చేశారు. నామినేషన్ పత్రాలు పరిశీలన వచ్చే నెల 5-12-2025 నాడు జరుగుతుందని పత్రాలు సరైనవే అని తేలితే అభ్యర్థులు జాబితా తుది జాబితా విడుదల చేయబడుతుందని ఎంపీడీవో అనంతరావు అన్నారు.

## సిరికొండ మండలంలో నామినేషన్ల దుమారం



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలో పంచాయతీ ఎన్నికల సందడి మరింత జోరందుకుంది. ఆదివారం గ్రామాల వారీగా అభ్యర్థులు భారీ మొత్తంలో నామినేషన్లు దాఖలు చేయడంతో మండలవ్యాప్తంగా రాజకీయ ం మరింత పెరిగింది. సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవుల కోసం అభ్యర్థుల మధ్య అసలైన పోటీ మొదలైనట్లు కనిపిస్తోంది.

**ఎంపీడీవో మనోహర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం**

సర్పంచ్ పదవి: 16 నామినేషన్లు వార్డ్ మెంబర్ పదవి: 17 నామినేషన్లు గ్రామాల వారీగా నామినేషన్ల వివరాలు పెద్ద వాల్గోట్ సర్పంచ్: 1వార్డ్ మెంబర్: 1 తూంపల్లి సర్పంచ్: 5 వార్డ్ మెంబర్: 3 న్యావనంది సర్పంచ్: 3 వార్డ్ మెంబర్: 6 గడ్కోలు సర్పంచ్: 1 వార్డ్ మెంబర్: 2 సర్పంచ్ తాండ సర్పంచ్: 1 రావట్ల సర్పంచ్: 1 పోతునూర్ సర్పంచ్: 1 చిన్న వాల్గోట్ సర్పంచ్: 2వార్డ్ మెంబర్: 4 పందిమడుగు సర్పంచ్: 1. కొండాపూర్ వార్డ్ మెంబర్: 1 రాజకీయ వాతావరణం రసవత్తరం మండలంలోని ప్రతి గ్రామంలో పోటీ మరింత హాట్‌గా మారింది. ముఖ్యంగా తూంపల్లి, న్యావనంది, చిన్న వాల్గోట్ గ్రామాల్లో నామినేషన్ల సంఖ్య అధికంగా రావటం అక్కడ గట్టి పోటీని సూచిస్తోంది. గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారం, మద్దతు కదలికలు, వర్గపోరాటాలు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామాల అభివృద్ధి, మౌలిక సౌకర్యాలు, స్థానిక సమస్యల పరిష్కారమే ఈ ఎన్నికల ప్రధాన అజెండాగా కనిపిస్తుంది.

## చిన్న వాల్గోట్‌లో రాజకీయ కదలికలు వేగం



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల హోరాహోరీ పోటీ వేడెక్కుతోంది. గ్రామ సర్పంచ్ పదవికి దాడివే గణేష్ ఆదివారం నామినేషన్ వేయడంతో గ్రామ రాజకీయాలు కొత్త మలుపు తిసుకున్నాయి. గ్రామ ప్రజలు, అభిమానులు భారీగా హాజరై గణేష్‌కు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్,జిల్లా యువ నాయకుడు ఉమ్మాజి నరేష్,ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి శు భాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధి, తాగునీరు, రహదారులు, వెలుగులు, యువత సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని దాడివే గణేష్ ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీస్సులే తనకు ప్రధాన బలం అని అభ్యర్థి పేర్కొన్నారు.చిన్న వాల్గోట్‌లో ఈ నామినేషన్‌తో ఎన్నికల ప్రచారం వేగం పెరిగింది. వర్గపోరాటాలు, మద్దతు గణాంకాలు, గ్రామ గుత్తాధిపత్యం అందరూ కలిసి ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారినట్లు కనిపిస్తోంది.

# హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

– ఇంజనీరింగ్ కాలేజీ తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన – గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం

– 480.36 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం – సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి: మంత్రి పొన్నం ప్రభాకర్







**హుస్నాబాద్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ది ఉత్తర తెలంగాణ కోనసీమ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డిసెంబర్ 3వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటిస్తుండడంతో ఆదివారం సిద్దిపేట కలెక్టర్ హైమవతి తోకలిసి సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభకు జన సమీకరణ బాగా జరుగుతుండడంతో పాటు వచ్చే వారికి తాగునీటి సౌకర్యాలు, పార్కింగ్ ప్రదేశాలు, బద్రత తదితర వాటిపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు 4 లైన్ కు, అక్కన్నపేట నుండి హుస్నాబాద్ రోడ్డుకు, కోహెడ లో నిర్మించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి, గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఇప్పటికే స్విమ్మింగ్ పూల్, వెటర్నరీ హాస్పిటల్, ఫిష్ మార్కెట్, వెజిటబుల్ మార్కెట్ ప్రతిపాదనలు చేశారని వాటికి సంక్షన్ రాగానే వాటి శంకుస్థాపన చేస్తామన్నారు. హుస్నాబాద్ మున్సిపాల్టీ అభివృద్ధికి కేటాయించిన 20 కోట్లు అభివృద్ధి పనులకు, 8 కోట్ల రూపాయలతో హుస్నాబాద్ లో అధునాతన డ్రైవింగ్ ట్రాక్ తో కూడిన ఆర్టీఏ కార్యాలయానికి, 6 కోట్ల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటుకు, ఉమ్మాపూర్ లో ఉన్న ఫారెస్ట్ లో వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలతో 10 కోట్ల రూపాయలతో అర్బన్ పార్క్ ఏర్పాటు కు శంకుస్థాపన చేస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల కింద బస్సులు ఇస్తారని హైదరాబాద్ నుండి హుస్నాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభిస్తారన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్ కి వెళ్లడానికి దూరం అవుతుండడంతో 70 మంది విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఫేజ్ 1 కింద కరీంనగర్ కొత్తపల్లి హుస్నాబాద్ కి ఫోర్ లైన్ రోడ్డుకి, 250 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చూసుకొని పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎల్లమ్మ చెరువు, మహా సముద్రం గండి టూరిజం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. పల్లె చెరువు, కొత్త చెరువు అభివృద్ధి జరుగుతుందన్నారు. హుస్నాబాద్ లో రింగ్ రోడ్డు ఉండాలన్నారు. కబడ్డీ అకాడమీ, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, స్టేడియం అభివృద్ధి, డిగ్రీ కాలేజీ పక్కన స్థలంలో పార్క్ అభివృద్ధికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. వంగరలో నవోదయ పాఠశాలకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్కతుర్తి లో జంక్షన్ అభివృధి చేసుకున్నామని అక్కడే ఐఐటీ బాసర ఏర్పాటుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. గోడౌన్ ల నిర్మాణాలకు మంజూరు అయిందనీ, హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ కి భూసేకరణ పూర్తయిందని దీని ద్వారా ఉపాధి కల్పన జరిగి ఆర్థిక వృద్ధి సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గౌరవెల్లి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అవుతున్నాయని ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ సస్య శ్యామలం చేస్తామని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు , మహిళలకు చీరలు, సున్నా వడ్డీ రుణాలు పంపిణీ జరుగుతుందని, గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని తెలిపారు.

**నియోజకవర్గ మండలాల వారిగా సమీక్ష సమావేశం**

ముఖ్యమంత్రి పర్యటన సర్పంచ్ ఎన్నికలపై చిగురు మామిడి, హుస్నాబాద్ రూరల్, టౌన్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి జన సమీకరణలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుపై నేతలకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయాలనీ అందుకోసం నేతలంతా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటూ ఇతర పార్టీల నుండి చేరాలనుకునే నేతలు స్థానిక నేతల సమ్మతితో చేరేలా చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షులకు సూచించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థి ఒక్కరే ఉండి వారు గెలవడానికి మిగిలిన నేతలంతా ఐక్యంగా పని చేయాలనీ ఆదేశించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అయిన నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న వడ్లు బోనస్ , రుణమాఫీ, రైతు భరోసా, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తన గెలుపుకు ఎలా పని చేశారో మీ అందరి గెలుపు కోసం పనిచేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా చంద్రమౌళిగౌడ్ నామినేషన్ దాఖలు




**చిన్నకోడూరు, నవంబర్30, (ప్రజా జ్యోతి):-** చంద్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సూరగోని చంద్రమౌళి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాల మొదటి సెట్ ను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజల సేవే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రాధాన్యంగా తీసుకుంటానన్నారు.

## తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



**తొగుట నవంబర్ 30,(ప్రజాజ్యోతి):** తొగుట మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) ని బండారుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ శారద రగోత్తం రెడ్డి, కుంభం బాలరెడ్డి లు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను సర్పంచ్ లుగా ఎన్నుకోవాలని, గ్రామాల అభివృద్ధి కి ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుందని, పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు యాదగిరి, శేఖర్ రెడ్డి, నరసింహరెడ్డి, స్వామి, ఎల్లయ్య, భారతక్క, లక్ష్మీ, సరోజిన తదితరలు పాల్గొన్నారు.

## ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దు




**మిరుదొడ్డి, నవంబర్ 30, ( ప్రజాజ్యోతి ) :** ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఏసీపీ రవీందర్ రెడ్డి సూచించారు. ఆదివారం మిరుదొడ్డి మండలం అల్వాల, రుద్రారం, చెప్యాల గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన సమాచారం అందించాలన్నారు. మద్యం, డబ్బులు పంచినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా గ్రామాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఓటర్లు ఓటు వేసే విధంగా చూడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై సమత, హరీష్ పాల్గొన్నారు.

# గురువుకి మించిన దైవం లేదు

– మనోహర్‌ను సన్మానించిన నాగరాజు – హాజరైన ఆత్మీయులు





**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 30:** విద్యలోనే గురు శిష్యులు కాదు వృత్తిలో సైతం ఉంటారని నిరూపించిన సంఘటన మండల కేంద్రం కొల్చారం లో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం నాడు పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్ ప్రజా ప్రతినిధి అయినప్పటికీ వృత్తిరీత్యా కుక్కర్ వంటలలో నైపుణ్యం కలిగిన యోధుడు ఆయన వద్ద శిష్యరికం పొందిన అదే గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుమ్మరి నాగరాజ్ తన తోచిన విధంగా గురువుకు శాలువా తో సన్మానం చేసి శిష్యుడు అనిపించుకున్నాడు. గురువుకి శిష్యుని సన్మానం అంటే శిష్యుడు తన గురువు పట్ల కృతజ్ఞత, గౌరవం తెలిపే ఒక అద్భుతమైన ఆచారం. ఇది శిష్యుడు గురువుకు కృతజ్ఞతలు తెలిపే ఒక సంప్రదాయం,అయితే మండలం లో గత కొన్ని సంవత్సరాలుగా కొల్చారం మండలం వ్యాప్తంగా పేరొందిన వంటల మాస్టర్ నాగూరి మనోహర్ అంటే తెలియని వాళ్ళు లేరు 40 సంవత్సరాలుగా ఏ శుభకార్యమైన వంట మాస్టర్ నాగురి మనోహర్ ఉండాల్సిందే ఇతని వద్ద ఎంతోమంది శిక్షణ పొంది ఇప్పుడు జరుగుతున్న శుభకార్యాలలో వంట మాస్టర్ గా చెలామని అవుతున్నారు. ఇతని శిష్య బృందంలో ప్రత్యేకతను చాటుకున్న మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుమ్మరి నాగరాజు గురువుకి ప్రత్యేక గౌరవాన్ని అందించారు. ఆదివారం కొల్చారం మండల కేంద్రం లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో గురువుని కుమ్మరి నాగరాజు సన్మానించారు. కొల్చారం లోని మిత్రబృందాల సమక్షంలో గురువుకి ప్రత్యేక సన్మానం చేసుకొని తన గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్. రామకృష్ణ గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, ముత్యం శ్రీను, ఆనంద్ ,నాగేందర్ ,రాజిరెడ్డి, సంజీవ్ రావు, దశరథ, ఉపేందర్ గౌడ్ ,వై. శేఖర్, చింతల యాదగిరి ,పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్ ,సుదర్శన్, వనమాల శ్రీధర్, అనిల్ ,సాయికుమార్, యాదగిరి, చింతల యాదగిరి, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్. వడ్డే రాజు ,బండి శీను, కృష్ణ, యాదగిరి, ఆర్కేల నాగరాజు, రెనందర్, ప్రభాకర్, నజీర్, అంజనిపుత్ర ,సత్యనారాయణ, తదితర మిత్రబృందాలు పాల్గొన్నారు.



## 58 క్లస్టర్లలో నామినేషన్‌ల స్వీకరణ




**సిద్దిపేట, నవంబర్ 30, (ప్రజా జ్యోతి) :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా 58 క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ ల స్వీకరణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల మిట్టపల్లి క్లస్టర్ల ను పరిశీలించారు. మిట్టపల్లి క్లస్టర్ లో మిట్టపల్లి, పాండవపురం, మందపల్లి గ్రామాలు, పొన్నాల క్లస్టర్ లో పొన్నాల, కిష్టసాగర్, నాంచార్ పల్లి గ్రామాల అధికారులు నామినేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్బర్ పేట, భూంపల్లి, తొగుట, మి రుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట అర్బన్, రూరల్, నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట్, బెజ్జంకి మండలాలలో నామినేషన్ల ల స్వీకరణ జరుగుతుందన్నారు. అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్టేజ్-1, స్టేజ్-2 ఆర్వోలు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే స్లిప్ జారీ చేయాలని సూచించారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో అభ్యర్థితో పాటు ఇద్దరికే అనుమతి ఉండేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు.

## ఎస్ఎస్ శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి





**హుస్నాబాద్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలం నేషనల్ హైవే రోడ్ వెంబడి జిల్లెలగడ్డ గ్రామం వద్ద గల ఎస్ఎస్ టి శిబిరాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి వాహనాల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వాహన పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అన్ని రిజిస్టర్ లు మెయింటైన్ చేస్తూ అత్యంత పారదర్శకంగా సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు ఉన్నారు.

## మూడు ముళ్ల బంధం వందేళ్ళ సంబంధం గుఱ్ఱపు మచ్చేందర్



**నారాయణఖేడ్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లా ఖేడ్ పట్టణంలోని కింగ్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో కానిస్టేబుల్ రాజు వివాహ వేడుకల్లో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మూడు ముళ్ల బంధం వందేళ్ళ సంబంధం లాగ ఉండాలని చిలకా గోరింకల కలకాలం సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపూర్ తాజా మాజీ ఎంపిటిసి అంజయ్య, సాగర్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, కుసంగి లక్ష్మయ్య, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, 8త్ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారం, ప్రభాకర్, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైస్‌చైర్మన్‌ను సన్మానించిన గీతా పారిశ్రామిక సంఘ సభ్యులు



**మిరుదొడ్డి, నవంబర్ 30, ( ప్రజా జ్యోతి) :** మిరుదొడ్డి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నె భూపాల్ గౌడ్ నియామకం పట్ల మిరుదొడ్డి గీతా పారిశ్రామిక సంఘం సభ్యులు ఆదివారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా పారిశ్రామిక సంఘం నుండి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సంఘం సభ్యులు పరుశురాములు గౌడ్, వెంకట్ గౌడ్, కనకరాజు, కిష్ట గౌడ్, లింగం, శ్రీకాంత్, రామస్వామి, శంకర్, బాలమల్లు, రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



**సిద్దిపేట అర్బన్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామం నుంచి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అంబటి మహేష్ గౌడ్ తో పాటు బి ఆర్ ఎస్ కు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో ప్రజా పథకాలకు ఆకర్షితులై ప్రజా పాలన వ్యవస్థ పట్ల నమ్మకం కలిగి పార్టీలో చేరుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తడకపల్లి గ్రామంలో అభివృద్ధిపై పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పై నమ్మకం ఉంచి పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ పటిష్టం కోసం కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించుకోవడానికి ముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, దాస అంజన్న, నాయకులు పరుశరాములు, మహిపాల్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, వంశీ, నర్సింలు, నవీన్, రాజు, కర్ణాకర్, శంకర్, కనకరాజు, రజిని, సన తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలు తపాల భీమలో చేరండి

- చారిత్రాత్మకమైన సేవలు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ సంస్థ
- తపాలా శాఖలో బీమా పొంది అనేక ప్రయోజనాలు పొందండి
- తాండూర్ తపాలా శాఖ ఇన్స్పెక్టర్ పి రాకేష్ రెడ్డి




**తాండూరు నవంబర్ 30 ప్రజాజ్యోతి :** జీవిత బీమా (పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్) గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో దోహదపడు తుందని తాండూరు తపాల శాఖ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ పి రాకేశ్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1884వ సంవత్సరంలో ప్రారంభమైన జీవిత బీమా సేవలను ప్రారంభిం చిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక పేద కుటుంబాలకు ఉపయోగ పడే విదంగా భీమా సేవలను విస్తరించే విధంగా చర్యలు చేపట్టిందని వివరించారు. అతి తక్కువ ప్రీమియంతో తపాల శాఖ ద్వారా ఈ బీమా సౌకర్యం ప్రారంభించడం తోపాటు అధిక బోనస్ ను కూడ అందిస్తున్న ఏకైక సంస్థ అని చెప్పారు. ఈ పథకం యొక్క ప్రధాన ప్రయోజనాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే అందుబాటులో ఉండే విదంగా తపాలా శాఖ సేవలు అందించేదని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని సేవలను మరింతగా విస్తరించడం కోసం తపాలా శాఖ నిర్ణయించినట్టు చెప్పారు. తపాల శాఖలో బీమ పొందిన వ్యక్తులలో ఐటీఐ హోల్డర్లు, లిస్టెడ్ కంపెనీల్లో పనిచేసే వారందరికీ ఈ పాలసీ ప్రయోజనాలను వర్తింపజేశారని చెప్పారు. 18 నుంచి 55 ఏళ్ల వయస్సు గల వ్యక్తులు ఈ పాలసీ తీసుకోవడానికి అరులని చెప్పారు. మరే ఇతర బీమా పాలసీ కంటే అత్యధిక మెచ్యూరిటీ ప్రయోజనాలు అందిస్తున్న సంస్థ అని గుర్తు చేశారు. అతి తక్కువ ప్రీమియంతో జీవిత భీమా పాలసీని అందిస్తోందని చెప్పారు. సెక్షన్ 80 ప్రకారం రూ. 1.50 లక్షల వరకు కూడ ఆదాయపు పన్ను చెల్లింపులో వెసులుబాటు లభిస్తుంద న్నారు. 3 సంవత్సరాల తరువాత బీమా పొందిన వ్యక్తులకు రుణ సదుపాయం కూడా లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీని పొందిన వారికీ ఎన్నో ప్రయోజనాలు లభిస్తు న్నాయని చెప్పారు. ఈ సౌకర్యాలు తాండూరు తపాలా శాఖ ప్రధాన కార్యాలయం నందు అన్ని సేవలతో పాటు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ పట్టిన ప్రాంత ప్రజలకు ఆధార్ నమోదు చేయడంలో ఉత్తమ ఫలితాలు సాధించామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లోని ఆధార్ కేంద్రాలు సరిగ్గా పనిచేయకపోవడం కారణంగా అనేక మంది ప్రజలు తాండూరు తపల శాఖ కార్యా లయానికి వచ్చి ప్రశాంతంగా నమోదు చేసుకున్నారని చెప్పారు. ప్రతి రోజు 80నుంచి 100వరకు ఆధార్ కార్డులో పేర్లు తప్పులను సరి చేసుకోవడం ఆధార్ అప్డేట్ వంటి సమస్యలను పరిష్కరించడంలో మా సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని చెప్పారు. తపాలా శాఖ అందిస్తున్న అన్ని సేవలు కూడా భద్రత పరమైన వని చెప్పారు.

# అంతారంలో కొలువు తీరిన శ్రీ ఆంజనేయ స్వామి

- వేదమంత్రాల సాక్షిగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన
- భారీగా తరలివచ్చిన మహిళా భక్తులు
- స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకులు




**తాండూరు నవంబర్ 30 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం అంతారం గ్రామంలో వేదమంత్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ ఆంజనేయస్వామి కొలువ తీరారు. వారం రోజులు పాటు సాగిన శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం రోజు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నో దశాబ్దాలుగా ఉన్న పురాతన ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు పురోహితులచే వేదమంత్రాలు, హోమాలు నిర్వహించి స్వామి వారికి అనేక పుష్పాలతో పూజించి నూతన వస్త్రాలతో అలంకరించి స్వామి వారిని ప్రతిష్ఠించారు. నూత నంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో గణపతి పూజలు నిర్వహించే విదంగా నవగ్రహాలు, నాగదేవత ధ్వజ స్తంభం ఆంజనేయ స్వామి విగ్రహం ఆలయ గోపు రంపై శిఖరం వంటివి ఏర్పాటు చేశారు. ఇట్టి పూజ లో మహిళ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. ఆలయం వద్ద కొలువు తీరిన దేవత మూరు లను భక్తులు దర్శించుకుని మొక్కులు సమర్పించుకు న్నారు. ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే



మనోహర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఎస్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,తాండూర్ మాజీ జెడ్పిటిసి గౌడి మంజుల వెంకటేశం, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ళ నర్సింలు, బంటు మల్లప్ప, బంటు వేణుగోపాల్, కోర్వార్ నగేష్, లింగదల్లి రవికుమార్,మాజీ కౌన్సిలర్ ఎం శ్రీనివాస్, అంతారం మాజీ ఎంపిటిసి శాంతయ్య, ఆంజనేయ స్వామి భజన మండలి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నాయకత్వంలో...
# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

స్థానిక ఎన్నికల ముందు భారీ చేరికలతో ఉత్సాహంలో పార్టీ నేతలు





**పరిగి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నాయకత్వంలో పూడూరు, పరిగి మండలాల్లోని పలు గ్రామాల నుంచి మొత్తం 160 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బియస్పీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన అనేక మంది నాయకులు ఆదివారం పరిగి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, మంచన్ పల్లి ఆనంద్, సింగం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకొని బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ..“స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే ప్రతీ కార్యకర్త గ్రామాల్లో శ్రమించాలని, ప్రజలతో కలిసిమెలిసి వారి సమస్యలను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం మరింత పెరిగేలా ఈ చేరికలు దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**దోమలో కాంగ్రెస్ పార్టీకి షాక్..** బీఆర్ఎస్ పార్టీలో చేరిన కొండైపల్లి గ్రామస్తులు.....దోమ మండలం కొండైపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బీజేపీ పార్టీ నాయకులు ఆదివారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానం పలికారు.


# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభమించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో 4వ వార్డ్ మరియు 23 వ వార్డ్ లో రోడ్స్ డ్రైనేజీ, పాడువటం మరియు పార్కులు పూర్తిగా పాడువటంతో నిరుపయో గం ఉండడంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ పలు అభివృధి పాలీనులకు కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయిం చారు. మదర్ థెరిసా పార్క్‌లో చిల్డ్రన్'స్ ఎక్విప్మెంట్స్ సాయి కీర్తి లేఔట్ పార్క్ ఓపెనింగ్ సాయి కీర్తి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నుకు 14 లక్షల రూపాయలుతో సాయి లక్ష్మి రోడ్ ఓపెనింగ్ 20 లక్షల రూపాయలుతో ప్రశాంత్ గోల్డెన్ హిల్స్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్ 55 లక్షల రూపాయలుతో ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభమించిన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి న్ ఎం సి మహిళ అధ్యక్షురాలు శ్రీమతి కడియాల ఇందిరా ఆలేటి శ్రీనివాస్, ,23 వ డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ బాబు,సిద్దనాల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ నాగరాజు,వీరబాబు, వాసు, శివ యాదవ్, మధు, నారాయణ రెడ్డి,సురేంద్ర యాదవ్ తులసి దాస్ , ప్రశాంత్ రెడ్డి, మురళి కృష్ణ, అది రెడ్డి, కోటేశ్వర్ రావు, సుధాకర్, రవీందర్ రెడ్డి, రమణ, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమం, మౌళిక వసతుల కల్పనే నిజమైన అభివృద్ధి

: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి) :** 132 – జీడిమెట్ల డివిజన్ వసంత్ విహార్ కాలనీలో దాదాపు 35 లక్షల రూపాయల నూతనంగా నిర్మించిన రెండు సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పనే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ బాబు, ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేణు, సభ్యులు మానస్, శ్రీధర్, అరుణ్, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, కుంట వేణు, శ్రీకాంత్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన బోట్ల తిరుపతి, దబ్బెట తిరుపతి ముదిరాజ్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు సోమాజిగూడ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ జన్మదినం సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు బొట్ల తిరుపతి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బెట తిరుపతి లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి రాజకీయ రంగంలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.



# అంగరంగ వైభవంగా పెండ్లి వేడుకలు



- నూతన వధూవరులను ఆశీర్వదించిన అజ్గర్ పటేల్

**తాండూరు నవంబర్ 30 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం గుంత బాస్పల్లి గ్రామానికి చెందిన ఈడిగి జగ్గయ్య గౌడ్ కుమారుడి వివాహ వేడుకలు కర్ణాటక రాష్ట్రం చించొల్లిలో జరిగాయి. ఈ పెళ్లి వేడుకలలో గ్రామానికి చెందిన అజ్గర్ పటేల్, దస్తయ్య గౌడ్ పాల్గొని నూతన దంపతులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. బంధువులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెప్పారు.

# ఆశయంతో ప్రజాసేవ చేయుటకు వస్తున్న ఆశీర్వదించండి

- సంజం గారి నరసింహారెడ్డి



**కులకచర్ల, ప్రజాజ్యోతి నవంబర్ 30 :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపాహాడ్ యువ నాయకులు సంజం గారి నరసింహారెడ్డి రాజకీయరంగంలో అడుగులు వేయడానికి గ్రామం తరపున ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. మాజీ నేషనల్ క్రికెట్ ప్లేయర్ వికలాంగుల రాజకీయ రంగంలో సర్పంచి అభ్యర్థిగా పుట్టా పహాడ్ గ్రామం తరపున ముందుకు రావడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సర్పంచ్ వార్డు ఎన్నికలలో యువకులు ముందుకు రావాలిని సూచించారు . పుట్టపహాడ్ గ్రామా ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే పుట్టిన గడ్డకు మేలు చేసి, గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరినారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నేటి యువత సద్వినియోగపరుచుకొని రాజకీయ రంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు అంతం పలకలి అంటే ప్రతి ఒక్క యువతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.గ్రామ ప్రజలు ఒకసారి నాకు అవకాశం ఇస్తే ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తానని అన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం కరీంపూర్ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 30(ప్రజాజ్యోతి) :** జిల్లా పరిధిలో జరుగుతున్న 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు–2025 (సర్పంచ్, వార్డు సభ్యులు) సందర్భంగా ఎన్నికల బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన పంచాయతీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టారు. కోటపల్లి మండలం కరీంపూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్– ఎండి ఖాజా హమీదుద్దీన్ ఎన్నికల విధులను సమయానికి, విధి విధానాల ప్రకారం నిర్వర్తించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహించినట్లు కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడైంది. దీనితో ఆయన్ని తక్షణమే సస్పెండ్ చేసినట్లు సమా చారం. ఎన్నికల నిర్వహణలో ఏ విధమైన అలసత్వం అంగీకారం కాదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యతలను ప్రామాణికంగా, పర్య వేక్షణతో, సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో నామినేషన్ కార్యక్రమం

- బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా శ్రీకాంత్ రెడ్డి నామినేషన్
- హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 30(ప్రజాజ్యోతి) :** మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థిత్వం స్థానిక రాజకీయ సమీకరణల్లో కీలక పాత్ర పోషించనుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామస్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలం, ఐక్యతను ప్రదర్శించారు. నామినేషన్ అనంతరం జరిగిన సభలో నాయకులు పార్టీ అభివృద్ధి పథకాలు, ప్రజల నమ్మకం గురించి మాట్లాడారు. స్థానిక ఎన్నికల వైపరీత్యాలు మారుతున్న నేపథ్యంలో ఈ నామినేషన్ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ నాయకత్వం సమన్వయంతో అభ్యర్థి విజయంపై ఆశాభావం వ్యక్తం చేసింది.

# కేసారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గుజ్జరి స్వప్న



**మోమిన్ పెట్ నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట్: వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కేసారం గ్రామ సర్పంచ్ పదవికి గుజ్జరి స్వప్న నేడు నామి నేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని గ్రామస్తుల అభీష్టం మేరకు తాను పోటీలో నిలుస్తున్నట్లు స్వప్న తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్య, రహదారులు, వీధి దీపాలు, మహిళా శ్రేయస్సు, యువత అభివృద్ధి వంటి విభాగాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతానని ఆమె పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలియజేశారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికలు జరిగి గ్రామం మరింత అభివృద్ధి చెందాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

# బీజేపీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లోకి చేరిక



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మర్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీజేపీ పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరారు. మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండలంలోని బిఅర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని గురుస్వామి బెజ్గాం శ్రీనివాస్ గుప్తా వారు వారి నివాసంలో ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 21,22 వ వార్డు ప్రెసిడెంట్లు నవీన్, శ్రీధర్ మరియు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండగగా పడమటి అంజన్న కోనేరు ప్రారంభం

### -శ్రీ పడమటి అంజన్న కోనేరుకు మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు ప్రత్యేక పూజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):
వందల ఏళ్ల సంవత్సరాల నాటి కోనేరు శిథిలావస్థకు చేరడంతో అట్టి కోనేరును పునరుద్ధరణ చేసి నేడు భక్తజనులకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని డిసెంబర్ 3 నుండి ప్రారంభంకానున్న శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు ఎంతో పవిత్రమైన పుష్కరిణిలో స్నానం చేసి స్వామివారిని దర్శనం చేసుకోవాలని పశు సంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.
ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి పునరుద్ధరణ పనులు పూర్తి కావడంతో ఆదివారం ఉదయం కోనేటిలో ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి ఆధ్వర్యంలో వేద పండితులు విద్వాన్ కే రాఘవేంద్ర చార్యుల నేతత్వంలో వేదమంత్రోచరణాల మధ్య పుణ్యాహవాచనము, మాతృక పూజ,సప్త పుణ్య నది జలాల ఆవాహనము, కలశపూజ,వరుణశాంతి,కూప



శాంతి, కోనేరుకు నది జలాలతో అభిషేకము, పంచగవ్యములతో అభిషేకము, స్వామివారి ఉత్సవ విగ్రహానికి అభిషేకము పూర్ణాహుతి మహా మంగళారతి కార్యక్రమాలు కన్నుల పండుగ కొనసాగాయి.
కోనేరు ప్రారంభోత్సవ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి లలిత దంపతులు పసుపు కుంకుమలతో చీర సారేలతో పంచ నదుల జలాలను కోనేటి జలాలు సమర్పించారు. దీంతో కోనేరు ప్రారంభోత్సవంలో పాల్గొన్న వేలాది



మంది భక్తుల జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ జై భజరంగ్ బలి నినాదాలతో కోనేరు ప్రాంతం మారుమోగింది.
అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య, బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొండయ్య మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి. స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్ ఎండోమెంట్ అధికారిని కవిత, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# దారుణం ముళ్ళ పొదల్లో నవజాత శిశువులభ్యం

**-ముళ్ళ పొదల్లో అనాధ పసిపాప ఏడుపు విని - 108 అంబులెన్స్ కు పిలుపు**

**-దేవుడిలా వచ్చి పసికందును ఊపిరి పోసి కాపాడిన108 సిబ్బంది**

నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి): కన్నతల్లిననేది మరిచి పసికందును ముళ్ళ పొదల్లో పడేసి వెళ్లిన సంఘటన నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అప్పక్ పల్లి గ్రామ కాటన్ మిల్ సమీపంలో ముళ్లపొదల్లో ఆడశిశువును గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసి





వెళ్లారు. స్థానికులు పాప ఏడుపులు విని స్థానిక యువకులు జిల్లా108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108సిబ్బంది వుటవుట్టిన సంఘటన స్థలానికి చేరుకొని, ఆ నవజాత శిశువు చూసి చలించిపోయి,చిన్న గాయాలతో మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న నవజాత శిశువును గమనించిన టెక్నీషియన్స్ శిరీష" అంబులెన్స్ లోనే ప్రథమ చికిత్స అనగా ఆక్సిజన్, నవజాత శిశువు సంరక్షణ పద్ధతులను పాటిస్తూ, దగ్గర్లో ఉన్న నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మహేందర్ గారు పరీక్షించి, ప్రస్తుతం శిశువు ఆరోగ్యం మెరుగ్గానే ఉందని చెప్పారు. నారాయణపేట జిల్లా 108 సిబ్బంది, టెక్నీషియన్ శిరీష, పైలెట్ రాములు, లాను స్థానికులు మరియు జిల్లా ఆసుపత్రి వైద్యులు మరియు నారాయణపేట జిల్లా 108 సూపర్వైజర్ రాఘవేంద్ర అభినందించారు.

## సంజీవ్ ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మహబూబ్ నగర్ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా



నియమితులైన అగంపల్లి సంజీవ్ ముదిరాజ్ ను, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి ఆది వారం వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం దిశగా నూతన అధ్యక్షుడు చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మిథున్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేలా నాయకత్వం వహించాలని సంజీవ్ ముదిరాజ్ కు సూచించారు. భవిష్యత్తులో పార్టీ కార్యకలాపాలు మరింత జోరుగా సాగి, శక్తివంతమైన కాంగ్రెస్ పునరాగమనానికి ఇది పునాది అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ క్లస్టర్ నందు ఇబ్రహీంబాద్, తిరుమలగిరి, నాయినోని పల్లి, పుల్పోని పల్లి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ల స్వీకరణ ను కలెక్టర్ పరిశీలించారు.హెల్ప్ డెస్క్ ఏర్పాటు



పరిశీలించారు. అభ్యర్థులకు నామినేషన్ల దాఖలులో సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. హన్వాడ మండలంలో ఇబ్రహీంబాద్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, తేమ శాతం రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళ ప్రారంభించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. కొనుగోలు కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ధాన్యం కాంట వేసే పద్ధతిని పరిశీలించారు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మండల అధికారులు ఉన్నారు.

# సమస్యాత్మక కేంద్రాల పరిశీలన

### - ప్రజలతో మాట్లాడిన ఎస్పీ, స్పష్టమైన ఆదేశాలు

మహబూబ్ నగర్ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలపరచేందుకు జిల్లా ఎస్పీ దరావత్ జానకి శనివారం కోయిలకొండ ప్రాంతంలో విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. రొండో విడత నామినేషన్ కేంద్రాలైన కోయిలకొండ, సంగినోని పల్లి, ఎల్లారెడ్డిపల్లి, మోదీపూర్, శేరివెంకటపూర్, సూరారం, ఖాజీపూర్ గ్రామాలను వరుసగా పరిశీలించారు. ఈ సందర్భంగా సమస్యాత్మక కేంద్రాలను స్వయంగా పరిశీలించి, పరిస్థితులపై స్థానిక పోలీసు అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.
భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయేందుకు కోయిలకొండ ఎస్సై తిరుపాజికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.
ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఓటరికి సురక్షితమైన, స్వేచ్ఛాత్మక వాతావరణాన్ని కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల్లో



జరుగుతున్న పత్రాల పరిశీలన, నమోదును ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, ప్రతి దశలో నిబంధనలకు అనుగుణంగా పారదర్శక విధానాలు పాటించాలంటూ సూచించారు. సందర్శనలో భాగంగా ప్రజలతో మాట్లాడి, భద్రత మరియు ఎన్నికల వాతావరణంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రజల సూచనలు, అవసరాల ప్రకారం వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా జరుగేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ జానకి తెలిపారు.

## అయ్యప్ప పూజలో పాలుపంచుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మహబూబ్ నగర్ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆముదాలపాడు మిథున్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప మాలధారులు, భక్తులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఆరాధనలు నిర్వహించారు. భక్తి ఘోషలతో,



ఈ పూజలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు మిథున్ రెడ్డిని సన్మానించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజల్లో శాంతి, ఆరోగ్యం, సుఖశాంతులు నెలకొనాలని మిథున్ రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల నవంబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉండే జర్నలిస్టులు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని,ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.ఆదివారం గద్వాలలోని వజ్రా అభినందన్ బ్యాంకిట్ హాల్లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట(టీయుడబ్ల్యూజే) జిల్లా నాలుగవ మహాసభలకు ఎస్పీ శ్రీనివాస్ రావు తో కలిసి కలెక్టర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా విశ్వసనీయ వార్తలతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని ఆకాంక్షించారు.జర్నలిస్టులు ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయడం వలన ప్రభుత్వ యంత్రాంగం కూడా వాటిపై స్పందించి తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.ఏదైనా ఒక విషయాన్ని వక్రీకరించి రాస్తే ప్రజల నమ్మకాన్ని కోల్పోవాల్సి వస్తుందని,నిజాలను రాసినప్పుడే మీడియాకు గౌరవం ఉంటుందన్నారు.తాను యుపిఎస్సి పరీక్షలకు సాధన చేసేటప్పుడు ప్రతిరోజు ఉదయాన్నే న్యూస్ పేపర్స్ చదవడం వలన తన వ్యక్తిత్వాన్ని,ఆలోచన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు.ప్రతినిత్యం పత్రికల్లో వచ్చే ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకోవడం వలన పోటీ పరీక్షల్లో అడిగే కరెంట్ అఫైర్స్ లో ఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చని పేర్కొన్నారు.టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వివిధ సందర్భాల్లో సెమినార్లు,శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని, ఫలితంగా జర్నలిస్టులు తమ వృత్తిలో మరింత ప్రతిభ చాటుతారు అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, ఆమోదయోగ్యమైన ఇతర డిమాండ్లను పరిష్కరించేందుకు నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తామన్నారు.జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తామని,వారి విలువైన సేవలు భవిష్యత్తులోనూ ప్రజలకు అందేలా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,అన్ని వృత్తుల్లో కెల్లా జర్నలిజం ఎంతో పవిత్రమైనదని,ఒకప్పుడు జర్నలిస్టులకు ఎంతో విలువ ఉండేదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.స్వాతంత్ర్యద్యమంలో ఎన్నో పత్రికలు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు,స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగించడానికి ప్రధాన పాత్ర పోషించాయని కొనియాడారు.ప్రస్తుతం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రతి పౌరుడు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను తెలియ జేయగలుగుతున్నారన్నారు.మీడియాలో ఏదైనా వార్త వస్తే ప్రజల మనోభావాలపై ఎలాంటి ప్రభావం చూపుతోందో అనే విషయాన్ని ఆలోచించి జర్నలిస్టులు తమ విధులను నిర్వర్తించాలని



సూచించారు.ఏదైనా సంఘటన జరిగిన వెంటనే పూర్వపరాలు పూర్తిగా తెలుసుకోకుండా తమ మీడియా సంస్థకే క్రెడిట్ రావాలని తప్పుడు వార్తలను వేగంగా వ్యాపింప చేస్తే ప్రజల్లో విశ్వాసం కోల్పోవాల్సి వస్తుందన్నారు.ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని,వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి నైతిక విలువలు దోహదపడతాయని మీడియాకు అవి అత్యంత ఆవశ్యకమన్నారు.ఏదైనా సంఘటనకు సంబంధించి ఆధారాలు లేకుండా పుకార్లను వ్యాపింప చేయడం వలన ప్రజలపై అది తీవ్రమైన ప్రభావాన్ని చూపి దుష్పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందన్నారు.జర్నలిస్టులు ఎవరికి భయపడకుండా,ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను రాయడం వలన ప్రభుత్వ పరిపాలన వ్యవస్థకు మేలు చేసిన వారవుతారన్నారు. దాంతో అధికార యంత్రాంగం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆస్కారమేర్పడుతుందన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకునే బాధ్యత తమపై ఉందని, వారి హక్కులను కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందని,ఫలితంగా ప్రజల్లో విలేకరులకు గౌరవం పెరుగుతుందన్నారు.సోషల్ మీడియా విస్తృతమైనప్పటికీ నిజాలను రాసే వారికే విలువ ఉంటుందని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులని,ఇక్కడి జర్నలిస్టులు సైతం ప్రజలకు మేలు చేసే వార్తా కథనాలు రాస్తూ బాధ్యతాయుతంగా పనిచేయడం సంతోషకరమన్నారు.వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు కాపాడేందుకు,ఐక్యతగా ఉండేందుకు తమ సంఘం ఎన్నో ఏళ్లుగా పని చేస్తోందన్నారు.ప్రభుత్వం అర్హులైన వారికే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని,జర్నలిస్టుల వెల్ఫేర్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు.ఈ మహాసభల్లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, మధు గౌడ్,శ్యామ్,బాలస్వామి,కన్నయ్య,ప్రశాంత్,జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,ఇతర సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై కలెక్టర్ ఆగ్రహం

**- నామినేషన్ల పరిశీలనతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యంపై కఠిన హెచ్చరిక**

మహబూబ్ నగర్ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం గండీడ్ క్లస్టర్లో పరిశీలించారు. గండీడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్లో గండీడ్, జంగం రెడ్డిపల్లి, అంచన్ పల్లి గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు వచ్చిన నామినేషన్ల పరిశీలనను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. రిటర్నింగ్ అధికారితో మాట్లాడిన కలెక్టర్ నామినేషన్ల వివరాలు, ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులపై సమాచారం సేకరించారు. అంచన్ పల్లి గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోటీ అభ్యర్థులకు సూచిస్తూ "ఎన్నికల ఖర్చు నిర్వహణలో పారదర్శకత పాటించాలి. కొత్త బ్యాంక్ ఖాతా ఓపెన్ చేసి అన్ని ఖర్చుల రికార్డులు నమోదు చేయాలి" అని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన సిబ్బంది లేమిపై ఆగ్రహం గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. కేంద్రంలో సిబ్బంది లేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం, కొనుగోలు పత్రాలు ఇవ్వకపోవడం, నిన్నటి నుండి వేచి ఉన్నా స్పందన లేకపోవడం లేదు అని రైతులు తమ సమస్యలను వివరించారు.ఈ అంశాలపై కలెక్టర్ అక్కడే సహకార శాఖ అధికారిని దృష్టికి తీసుకువచ్చి కేంద్ర ఇంచార్జిపై తక్షణ చర్యలకు ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను కూడా ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ "తూకం వేసిన వెంటనే రైతులకు కొనుగోలు పత్రం ఇవ్వాలి. ఒకసారి పత్రం ఇచ్చిన తర్వాత ధాన్యం పూర్తిగా నిర్వహణ బాధ్యత కొనుగోలు కేంద్రానిదే" అని స్పష్టం చేశారు. అలాగే



సన్నరకానికి మద్దతు ధరతో పాటు రూ.500 అదనపు బోనస్ ఇవ్వబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు. ప్యాడీ క్లీనర్లు వినియోగిస్తున్నారా అని ఆయన రైతులను ప్రశ్నించారు. కలెక్టర్ సందర్శనతో అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణతో పాటు రైతులను ఇబ్బంది పెట్టే అంశాలపై కూడా ఆయన దృష్టి సారించడం ప్రజల్లో ప్రశంసనీయంగా మారింది.

## కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కార్యకర్తల కాంగ్రెస్‌లో చేరికలు

### - కాంగ్రెస్ పార్టీ పేట నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి

దామరగిద్ద నవంబర్ 30 (ప్రజాజ్యోతి):
దామరగిద్ద మండల పరిధిలోని మొగల్ మడ్కా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన కావాలి నర్సిములు తిరుమలేష్ డ్రైవర్ తిమ్మప్ప బాలమొల్ల హన్మంతు



తదితరులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుంభం శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు యువకులు పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం గ్రామంలో
# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

– బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచి అభ్యర్థి గాఎండి సలీమా



**ముదిగొండ నవంబర్ 30(ప్రజా జ్యోతి)** మండలం పరిధిలోని న్యూ లక్ష్మి పురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి సుమారు 20 మంది మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ నాయకులు బంకా మల్లయ్య సమక్షంలో చేరారు ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పినారు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన గ్రామ సీనియర్ నాయకులు రెహమాన్ మరియు బాబు వారి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారు ఎండి కాసింబాబు ఎండి సలీమా ఎండీ అబ్దుల్ అజీజ్ ఎండి సాజిదా ఎండి హాసిజ్ ఎస్కే సన ఎండి నజీర్ ఎండి ఎండి సమీర్ అహ్మద్ ఎండి సూపియాన్ వజ్రమ్మ పల్లె పొంగునాగేశ్వరావు భద్రయ్య బుయ్య వెంకన్న తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాన బాల కిరణ్ మొర పాపారావు నబీ సాబ్ నక్కల కోటయ్య ఎర్రగడ్డ ఉపేందర్ బాలయ్య పొడుగు శ్రీను తదితరులు ఉన్నారు.

# యువత సేవాభావం కలిగి ఉండాలి: ఏసిపి వసుంధర ఐపీఎస్

– మనీషా వైద్య ఖర్చులకు 45వేలు ఆర్థిక సహాయం
– యువ భారత శక్తి సభ్యులను అభినందించిన ఏసిపి



**సత్తుపల్లి నవంబర్30(ప్రజా జ్యోతి)** యువత సేవాభావం కలిగి ఉండాలని కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్ అన్నారు. మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన నక్కా మనీషా గత కొద్ది రోజుల నుంచి వెన్నుపూస సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. నిరుపేదలకు అవడంతో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. యువభారత శక్తి సభ్యులు సోషల్ మీడియా ద్వారా రూ.. 45వేలు రూపాయలను ఫండింగ్ చేసినారు. ఆ డబ్బులను ఆమె వైద్య ఖర్చులకు ఇచ్చే విధంగా కల్లూరు ఏసిపి ఆధ్వర్యంలో వారి అన్న అయిన లక్ష్మణ్ చేతికి ఆదివారం ఎసిపి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం ఒక వరం అని, యువభారత శక్తి సభ్యులను అభినందించారు. వారు ఎప్పటినుంచో చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి, యువతలో కూడా ఇంతసేవ సర్వీస్ ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు. సభ్యులు సోషల్ మీడియాలో అవేర్నెస్ పెంచే విధంగా మంచి గురించి పబ్లిసిటీ చేయాలని, భవిష్యత్తులో ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేసి,అందరికి ఆదర్శంగా నిలబడాలని సూచించారు. ఆమె వెంట యువభారత శక్తి ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## పేద ప్రజల అభివృద్ధి
# కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి నవంబర్30(ప్రజా జ్యోతి)** పేద ప్రజలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని నేతాజీ రోడ్ లో గల నీరుకొండ రాంబాబు,ఉషా కి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఆదివారం ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత గృహప్రవేశానికి ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె పూర్తయిన ఇంటిని లాంచినంగా ప్రారంభించారు. ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అతి తక్కువ కాలంలోనే నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజాపాలనలో, సంక్షేమ,అభివృద్ధి పథకాలతో ముందుకు నడిపిస్తున్నారని అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్, వంగరి రాకేష్, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, చల్లగుండ్ల కృష్ణయ్య,దూదిపాళ్ల రాంబాబు, రామారావు, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో
# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో నడక సాధకులకు ఉచిత బిపి,షుగర్ మరియు కంటి పరీక్షలను నిర్వహించి ఆరోగ్య అవగాహన కలిగించిన డాక్టర్లు లైన్స్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామనాథం, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ. నేటి సమాజంలో ప్రతి మనిషి ఏదోక అనారోగ్య సమస్యతో ముఖ్యంగా బిపి, సుగర్ లాంటి సమస్యలుతో సతమతమవుతున్నారని అనారోగ్య సమస్యల పరిష్కారానికి ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం నడక మరియు యోగా వంటి ఆసనాలు వేయడం సంపూర్ణ ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నిరంతరం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదోక కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని ఈరోజు ఉదయం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమంలో నడక సాధకులు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ దుర్గ నాగేశ్వరావు,డాక్టర్ ఏ.రాంబాబు,గోవర్ధన్ విశ్వేశ్వరరావు లతో పాటు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకుల కమిటీ సభ్యులు విజయ్, దామోదర్ రెడ్డి ,వెంకట్ బాబు,షఫీ, నరసింహారావు, మంద వెంకటేశ్వర్లు మురళీ, రమా శేఖరం, సబిత, సావిత్రి, కళావతి, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు
# ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సోదర భావంతో మసీదుకు ఆహ్వానించిన ముస్లిం సోదరులు

– మసీదును సందర్శించచన అన్యమతస్తులు – మసీదుకు రండి మసీదుని సందర్శించండి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జమాతే ఇస్లామీ హింద్ సెంట్రల్ శాఖ, ముతవల్లి జామా మస్జీద్ సముక్త ఆధ్వర్యంలో ఆదివారం అన్యమతస్తులను ఆహ్వానించి కమాన్ బజార్ లోని జామియా మసీదు కి రండి,మసీదును సందర్శించండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండింటి వరకు కమాన్ బజార్ లోని హిందూ సోదరులను, క్రైస్తవ సోదరులను ప్రేమపూర్వకంగా మసీదుకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మసీదును చూపించి నమాజ్ ఆచరణ విధానం , వుజూ చేసే విధానాన్నివివరించడం జరిగింది. ఈ సందర్భంగా సందర్శకులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.సందర్శకులు ఈ వినూత్న కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలా మసీదును సందర్శించడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాల వల్ల సమాజంలో సోదర భావం మతసామరస్యం పెంపొందడంతోపాటు అపార్థాలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ,ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి,సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ ,నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్,వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,జామా మస్జిద్ బాధ్యులు మహేమూద్ ,హంజా, ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం,ఐట రీజనల్ సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,ఫయాజ్,షేక్ ఇలియాస్,నజముద్దిన్ ,అబ్దుల్ రజాక్,గౌస్,ఎజాజ్, యాసర్ అహ్మద్,గఫూర్, కబీర్ ఖాన్,ముస్లిమేతర సోహుదర్లు పాల్గొన్నారు.

# ఖమ్మంలో డిసెంబర్ 1న జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమం

– మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కృష్ణయ్య – వర్ధంతి జయప్రదం చేయండి
– రావుల హనుమంతరావు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీసు కృష్ణన్న ముదిరాజ్ వర్ధంతి సభ గోడ పత్రికలు ఆవిష్కరణ స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఘనంగా నిర్వహించింది.గోడ పత్రికలు ఆవిష్కరణ అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో పోలీస్ కృష్ణయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సర్వీసులో ఉండి ఆయన కుటుంబాన్ని కూడా ఆలోచించకుండా తెలంగాణ వస్తదో రాదో అనే ఆందోళనతో ప్రాణాన్ని బలిదానం ఇచ్చి తెలంగాణ ఉద్యమానికి మరింత ఊపిరి పోసిన కృష్ణ కృష్ణయ్య ముదిరాజ్ త్యాగాలకు గుర్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో విగ్రహావిష్కరణ చేయాలని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్యాంక్ బండ్లపై పోలీస్ కృష్ణయ్య విగ్రహాల ఆవిష్కరణ చేయాలని,వర్ధంతి,జయంతులను కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.బిసి ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ములకలపల్లి సంగమేశ్వర రావు మాట్లాడుతూ. పోలీస్ కృష్ణయ్య త్యాగాలను గుర్తించి , జన్మించిన కామారెడ్డి జిల్లాకు పోలీస్ కృష్ణయ్య జిల్లాగా నామకరణం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.పోలీస్ కృష్ణయ్య వర్ధంతి కార్యక్రమలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో పిట్టల రాంబాబు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ సహాయ కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్,ఎరకల రమేష్ ముదిరాజ్, యూత్ నాయకులు తవడ బోయిన కృష్ణ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు లింగన్న బోయిన సతీష్ ముదిరాజ్, వెంగంపల్లి సురేష్ ముదిరాజ్, అంగన బోయిన నరేష్ ముదిరాజ్, ముద్రబోయిన కోటి ముదిరాజ్, తదితర ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక ఎర్త్ సైన్స్
# యూనివర్సిటీ ప్రారంభానికి సమగ్ర ఏర్పాట్లు చేయాలి

– అధికారులు క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించాలి
– ఉమ్మడి ఖమ్మం జిల్లాలోరహదారులు, నీటిపారుదల, విద్యుత్ రంగాల అభివృద్ధి
– గోదావరి జలాలను ప్రతి ఎకరకు చేరవేసే దిశగా అడుగులు
– ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 30, ప్రజా జ్యోతి** డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, రాహుల్ తదితర అధికారులు పాల్గొనగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. సభాస్థలాన్ని సందర్శించిన మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా నిలిచే విధంగా దేశంలోనే ప్రత్యేకత కలిగిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని అన్నారు ,గతంలో సింగరేణి నిర్వహించిన 'స్కూల్ ఆఫ్ మైన్స్' అనుభవాన్ని గుర్తుచేస్తూ, జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనకు చేసిన కృషి గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి నేపథ్యంలో ప్రత్యేక యూనివర్సిటీ అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వెంటనే ఆమోదం తెలపడంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని అన్నారు ,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటించిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు, ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా పేరుగాంచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజ సంపద లభ్యమయ్యే ప్రాంతంగా ఉండడంతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశమైందని మంత్రి తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, పదేళ్లు భారత ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను గౌరవిస్తూ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, మంత్రివర్గం , అసెంబ్లీ దీనిని ఆమోదించాయని అన్నారు , జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని, పాల్వంచలో గడువు పూర్తి చేసిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం బైపాస్ రహదారి కోసం 420 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారని , మెడికల్ కాలేజీలో హాస్టల్ సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మంజూరు పొందనున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణానికి అవసరమైన 3400 కోట్ల నిధులు ముఖ్యమంత్రి ఆమోదించినట్లు వెల్లడించారు. పినపాక, మరెళ్లపాడు, తుమ్మలచెరువు , సింగం భూపాలం, అశ్వరావుపేట, అన్నదైవంపాడు, ముకమామిడి అభివృద్ధితోపాటు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వైరా, సత్తుపల్లి, మధిర, అశ్వరావుపేట, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందనున్నాయన్నారు, కొత్తగూడెం%–%ఇల్లందు%–%హైదరాబాద్ రహదారి నిర్మాణానికి ఆమోదం లభించగా పనులు ప్రారంభించబడ్డాయని మంత్రి తెలిపారు. భద్రాచలం%–%మణుగూరు%–%ఏటూరునాగారం %–%చౌటాల రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ రెండు లైన్ల రహదారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు పనులు పురోగతిగా ఉన్నాయని తెలిపారు . ఖమ్మం కేంద్రంగా సూర్యాపేట%–%రాజమహేంద్రవరం%–%నాగవ్రార్%–%అమరావతి రహదారులు పూర్తి కానున్నాయని, ఖమ్మం%–%భద్రాద్రి జిల్లాల అభివృద్ధి కోసం రింగురోడ్లు కూడా ఆమోదించబడ్డాయని వివరించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులు, నీటిపారుదల విద్యుత్ రంగాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, పాల్వంచ పునర్జీవనంలో భాగంగా విద్యుత్ ఉపకేంద్రాల మంజూరు ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి సహకారంతో నూతన బస్టాండ్ నిర్మించేందుకు, పాల్వంచలో జెన్‌కో సహకారంతో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిని ప్రతిబింబించేలా అన్ని సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని, బాధ్యతల అప్పగింపును మంత్రి కి వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యమంత్రి పర్యటనకు చేపడుతున్న భద్రతా చర్యలు, ఏర్పాట్లను వివరించారు. శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ పరిశోధనల వంటి రంగాల్లో దేశస్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అధికారులు అత్యంత క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను ప్రజల ప్రతిష్ఠకు తగిన విధంగా అత్యుత్తమంగా నిర్వహించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. పర్యటన విజయవంతం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతో కలిగి ఉండాలి

– గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని
– రౌడీషీటర్లకు డీఎస్పీ, సీఐ ఎస్ఐ కౌన్సిలింగ్



**టేకులపల్లి,నవంబర్30,ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని రౌడీ షీటర్లకు గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు డిఎస్పి చంద్రబాను కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున్న శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మండలంలోని రౌడీషీటర్లకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు కానీ విద్వేష పూరిత గొడవలు,పాత కక్షలు లాంటివి పునరావృతం చేయకుండా,సత్ప్రవర్తన కలిగి ఉంటే వారిపై ఉన్న పాత కేసులు తీసివేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు పాటిస్తూ, ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని సూచించారు. సమస్యాత్మక అంశాలపై పోలీసులు నిఘా ఉంచారాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ,ఎస్ ఐ ఆలకుంట రాజేందర్,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..

37,440 వార్డులకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం అధికారులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రికి ప్రకటించే అవకాశం ఉంది. నామినేషన్లపై అభ్యంతరాలను డిసెంబర్ 1న స్వీకరించి, 2వ తేదీన పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 4




చివరి తేదీ. షెడ్యూల్ ప్రకారం తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు, 1,12,242 వార్డులకు మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.3,000 కోట్ల నిధులు 2026 మార్చి 31కి మురిగిపోనున్న నేపథ్యంలో, రాష్ట్ర కేబినెట్ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోనున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా, బీసీలకు 17.08 శాతం రిజర్వేషన్లు కేటాయించారు.

## పటేల్, చంద్రబోస్‌లను కాంగ్రెస్ విస్మరించింది

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకే కుటుంబంపై దృష్టి సారించి, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులను పట్టించుకోలేదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు విమర్శించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉన్న ఈ రోజుల్లో అన్ని మతాలు, కులాల ప్రజలు ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. గుజరాత్‌లోని వడోదరలో జరిగిన సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ లో వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపైనా వెంకయ్య నాయుడు మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'భారత్ ది డెడ్ ఎకానమీ' అని చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించిన విధానాన్ని గుర్తు చేశారు. అయితే భారత ఎకానమీపై యూఎస్ అధినేత వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఇండియాది ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని పేర్కొన్నట్లు వెల్లడించారు.భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మారింది. అదే సమయంలో దేశంలో ఐక్యత ఉండాలి. అదే సర్దార్ పటేల్ చూపిన మార్గం. దేశం ముందు, పార్టీ తర్వాత అని పటేల్ నమ్మారు. ఏక్తా యాత్ర నుంచి ప్రేరణ పొంది కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా మనమందరం ఈ సూత్రాలను దృష్టిలో ఉంచుకుని పని చేయాలి. భారతదేశమంతా ఒకటే. దేశ ప్రజలందరూ



ఐక్యంగా ఉండాలి. కాంగ్రెస్ పాలనలో సర్దార్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకుల గురించి ఎప్పుడూ చర్చ జరగలేదు. ఐక్యతా విగ్రహం జాతీయ గర్వం. ఇది ఒక అద్భుతమైన ఘనత. ఈ విగ్రహ ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోదీని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. కాంగ్రెస్ కాలంలో వారు ఒక కుటుంబం గురించి విస్తృతంగా దృష్టిసారించారు. చాలా సంస్థలకు ఆ కుటుంబ సభ్యుల పేరు పెట్టారని అన్నారు. ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యతా విగ్రహం ఉన్న కెవాడియా ఒక చారిత్రక ప్రదేశంగా మారిందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. "భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఈరోజు వడోదరలో జరిగే సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్‌లో పాల్గొనే అదృష్టం నాకు దక్కింది. దేశాన్ని ఏకం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమైక్యత, సార్వభౌమాధికారం, స్వావలంబనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ సరైన నివాళి. కరంసద్ నుంచి కెవాడియా వరకు జరిగే ఈ చారిత్రక మార్చ్ ముఖ్యంగా దేశ యువతలో జాతీయవాదం మేల్కొలుపునకు గుర్తుగా నిలుస్తుంది" అని వెంకయ్య నాయుడు పేర్కొన్నాడు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 26న ఆయన పూర్వీకుల గ్రామం కరంసద్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర డిసెంబర్ 5న నర్మదా జిల్లాలోని ఏక్తా నగర్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద ముగుస్తుంది. అయితే నవంబరు 30న వడోదరలో జరిగిన సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్‌లో వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, అన్నపూర్ణ దేవీ కూడా పాల్గొన్నారు.

# రూ.5 లక్షల కోట్ల భూ కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు.'ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపలికి కాలుష్య పరిశ్రమలను తరలించాలనే లక్ష్యం పేరు చెప్పి తప్పుడు దారిలో రూ.లక్షల కోట్ల తెలంగాణ సంపదను దోచుకునేందుకు పక్కా ప్లాన్ కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది' అని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. 'పరిశ్రమల తరలింపు ప్రధాన లక్ష్యం అయితే ఇది మొత్తం పరిశ్రమలకు ఒక పాలసీ నిర్ణయంగా కాకుండా పూర్తి స్వచ్ఛందంగా నచ్చిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలనడం, ఒక్కొక్క దరఖాస్తు వారీగా ప్రత్యేకంగా ప్రభుత్వం భూముల ట్రాన్స్ఫర్ కి ఆమోదం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం, ప్రస్తుతం ఉన్న పరిశ్రమల తరలింపుకు ఎలాంటి గడువు నిర్ధారించకపోవడం, అసలు పరిశ్రమలు తరలి వెళ్తాయా లేదా అన్న అంశాన్ని ప్రకటించకపోవడం వంటి అనేక లోపభూయిష్టమైన పాలసీని కేవలం డబ్బులు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా తీసుకువచ్చారు' అని లేఖలో కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.తరలించాలనుకునే పరిశ్రమలకు ప్రత్యామ్నాయ స్థలాలను ఈ విధానం గుర్తించలేదని, ఈ భూముల బదిలీతో కలిగి ఆవరణ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం వంటి లోపాలు పాలసీలో ఉన్నాయని లేఖలో మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. దీనివల్ల హైదరాబాద్‌లో కొత్త పారిశ్రామికాభివృద్ధికి బదులుగా పాత పారిశ్రామిక యూనిట్ల స్థానంలో ఆకాశహర్మ్యాలు, వాణిజ్య సముదాయాలు పెరిగే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.'కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు, పలుకుబడి ఉన్న రియల్ ఎస్టేట్ గ్రూపులు, రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలు, కుటుంబసభ్యులకు ప్రయోజనం చేకూర్చేలా హిల్ట్ పాలసీ రూపొందించారు' అని రాహుల్ గాంధీకి లేఖలో కేటీఆర్ వివరించారు. వీరందరికీ నామమాత్రపు ధరకి రాజధాని హైదరాబాద్‌లోని అత్యంత విలువైన భూములను పొందడానికి రూపొందించిన పాలసీ అని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పెద్దలు అవినీతి కోసం డబ్బుల కట్టల కోసం తీసుకువచ్చిన ఈ పాలసీ ముమ్మాటికి తెలంగాణ ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేయడమే అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నిబంధనలు తొలగించి రేవంత్ రెడ్డి తెలంగాణను కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీ నాయకుల అనుచరులకు ఏటీఎంగా మార్చేశారు' అని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా సంపదను దోచుకోవడానికి ఈ పాలసీని రూపొందించారని కేటీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి కేటీఆర్ రెండు కీలక ప్రశ్నలు సంధించారు. పెద్దఎత్తున జరుగుతున్న అక్రమాల గురించి ఇప్పటివరకు తెలియకుంటే కనీసం ఇప్పుడైనా తెలంగాణలో జరుగుతున్న రూ.5 లక్షల కోట్ల అవినీతి కుంభకోణాన్ని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే దేశ చరిత్రలోనే అతిపెద్ద భారీ భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉంటే తనకు తన పార్టీకి భాగస్వామ్యం ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతితోనే 5 లక్షల కోట్ల భూకుంభకోణం తెలంగాణలో జరుగుతున్నదని భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాహుల్ గాంధీ ఈ అంశంలో ఇప్పటికైనా మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ భారీ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి తన అవినీతి కోసం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఒప్పుకునేది లేదని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని చెప్పారు. తను రాస్తున్న ఈ బహిరంగ లేఖకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా ఉంటుందా లేదా? ప్రజల ఆస్తులను దోచుకుంటున్న తమ పార్టీ నాయకులకు అండగా నిలబడేలా మౌనం మాత్రమే సమాధానంగా వస్తుందా? అన్నది ప్రజలు గమనిస్తారు' అని రాహుల్ గాంధీకి రాసిన లేఖను కేటీఆర్ ముగించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్త ఎఫ్ఐఆర్

మొదటిపేజీ తరువాయి..

ఆరుగురు పేర్లను చేర్చారు. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిత్రోడాలతోపాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. దీంతో ఈ ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌పై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై కాంగ్రెస్ మండిపడింది. తమ పార్టీ అగ్రనాయకత్వంపై మోదీ-షా ద్వయం బెదిరింపులు, రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతోందని ఆరోపించింది. నేషనల్ హెరాల్డ్ కేసు బోగస్ అని అంతిమంగా న్యాయం గెలుస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. బెదిరింపులకు పాల్పడేవారు అభద్రత, భయంతో ఉంటారని రాసుకొచ్చారుఅటు నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునే విషయంపై ఢిల్లీ కోర్టు తన నిర్ణయాన్ని డిసెంబర్ 16కు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్(%ాజీా%)కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని నిందితులు తమ హస్తగతం చేసుకున్నారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిత్రోడాలతోపాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. కాగా మోతీలాల్ వోరా 2020లో, ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో 8 మంది మహిళలు, ఇద్దరు పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. వీరంతా ఘటన స్థలంలోనే మరణించారు. ఇక గాయపడ్డ 40



మంది ప్రయాణికులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎదురెదురుగా వచ్చిన బస్సులు ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగిందని.. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.ఒక బస్సు కారైకుడి వైపు వెళ్తుండగా.. మరొకటి మధురై వైపు వెళ్తోంది. తిరుపత్తూరు సమీపంలో ఈ బస్సులు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులు బస్సుల్లో చిక్కుకుపోయారు. సాయం కోసం ఆర్తనాదాలు పెట్టారు. సమాచారం అందుకున్న అత్యవసర బృందాలు రంగంలోకి దిగాయి. స్థానికుల సాయంతో వారిని బయటకు తీసి ఆసుపత్రులకు తరలించారు.తమిళనాడులో వారం రోజుల వ్యవధిలో రెండో ఘోర బస్సు ప్రమాదం ఇది. కొన్ని రోజుల క్రితం టెంకాశి జిల్లాలో రెండు బస్సులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. 50 మంది గాయపడ్డారు. ఆ సమయంలో రెండు బస్సుల్లో 55 మంది వరకు ఉన్నారు. ఇక ఆ ఘటన మరవకముందే మళ్లీ ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో.. బస్సులలో ప్రయాణం చేయడానికి జనాలు భయపడుతున్నారు.

## ప్రతిభావంతులైన భారతీయులతో అమెరికా ప్రయోజనం

మొదటిపేజీ తరువాయి..

అమెరికా ఆర్థిక పురోగతికి గణనీయమైన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే హెచ్-1బీ వీసాల దుర్వినియోగం కారణంగా అమెరికాలోని చాలా మందిలో వలసల వ్యతిరేక భావన ఏర్పడిందని మస్క్ చెప్పారు. ఇండియాన్ పాడ్‌కాస్ట్ లో పాల్గొన్న ఎలాన్ మస్క్ ఈ మేరకు తన అభిప్రాయాలను పంచుకున్నారు. బైడెన్ పాలనలో వలసలపై నియంత్రణ లేకపోవడంతో అక్రమ వలసలు పెరిగి సమస్యగా మారిందన్నారు. హెచ్-1బీ వీసా ప్రక్రియలో కొన్ని అమెరికన్ ఔట్‌సోర్సింగ్ కంపెనీలు దుర్వినియోగం చేసినప్పటికీ ఈ కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకూడదని మస్క్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతిభావంతులను అమెరికాకు తీసుకురావడానికి హెచ్-1బీ వీసా అవసరమన్నారు. ప్రతిభావంతులు అరుదుగా ఉంటారని, స్పేస్‌ఎక్స్, టెస్లా వంటి కంపెనీలు అలాంటి ప్రతిభావంతులకు ఎక్కువ జీతం చెల్లిస్తున్నాయని తెలిపారు. అమెరికాలో ప్రతిభావంతుల వలసలను ప్రోత్సహించాలని, అది దేశ ఆర్థిక పురోగతికి అవసరమని మస్క్ వివరించారు.

## సర్ గడువు డిసెంబర్ 11 వరకు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

అనుగుణంగా ముసాయిదా ఓటరు జాబితా, తుది ఓటరు జాబితా విడుదల తేదీలను సవరించింది. ముసాయిదా ఓటరు జాబితాను వచ్చే నెల 16న తుది ఓటరు జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేస్తామని ఈసీ పేర్కొంది. తొలుత విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 9న ముసాయిదా ఓటరు జాబితా, 2026 ఫిబ్రవరి 7న తుది ఓటరు బాబితా విడుదల కావాల్సి ఉంది. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, గోవా, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, బంగాల్‌లో రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది.ఎస్ఐఆర్ గడువును పొడిగించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌ను వారం పొడగించడమంటే కసరత్తును తక్కువ సమయంలో పూర్తి చేయలేమని ఈసీ గ్రహించిందని పేర్కొన్నారు. ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈసీ అహాన్ని విడిచిపెట్టి చివరిసారిగా జరిగిన కసరత్తు ఆధారంగా (2003 షెడ్యూల్ ప్రకారం) ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని పేర్కొన్నారు. మరో వైపు ప్రధాని మోదీపై ఆరోపణలు చేశారు.
ఇదిలా ఉండగా ఎస్ఐఆర్ సమయంలో దాదాపు 40 మంది బూత్‌స్థాయి అధికారులుమరణించారని, తీవ్ర ఒత్తిడికి గురయ్యారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. కొంత మంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపాయి. అందులో పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపాయి. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొన్నాయి. దీనిపై పార్లమెంట్‌లో చర్చించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశాయి. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదని వ్యాఖ్యానించాయి. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేదని, ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోందని ఆరోపించాయి. మరోవైపు ప్రతిపక్షాల ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.

## నేటినుండి పార్లమెంట్

# శీతాకాల సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

పాల్గొనాలని బిల్లుల ఆమోదానికి సహకరించాలని కేంద్రం విపక్షాలను కోరింది. ఇక పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై సోనియా నివాసంలో కాంగ్రెస్ నేతల కీలక సమావేశం జరగనుంది.దేశవ్యాప్తంగా చలి ప్రతాపాన్ని చూపిస్తుంటే రాజధాని ఢిల్లీ కాలుష్యంతో సతమతమవుతోంది. కాలుష్యం పై మోదీ ప్రభుత్వం నోరు మెదపకపోవడం, ఢిల్లీ బీజేపీ ప్రభుత్వం పొల్యూషన్ తీవ్రతను తక్కువ చేసి చూపిస్తున్నారని ప్రతిపక్షాలు సహా ఇప్పటికే నగర యువత, పర్యావరణ వేత్తలు ఆందోళనల బాటపట్టారు. దీంతో ఢిల్లీ కాలుష్యంపై ప్రతిపక్షాలు స్పందించాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలల్లో ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చించాల్సేందని ఇప్పటికే లోకసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీలో నానాటికి క్షీణిస్తున్నా వాయు నాణ్యతపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ అత్యవసర ఆరోగ్య పరిస్థితి పై త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించాలని డిమాండ్ చేశారు. వాయుకాలుష్యం వల్ల చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆయన కొంతమంది తల్లులతో తన నివాసంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ వేశారు. తాను కలిసిన ప్రతి మాతృమూర్తి ఒకే విషయం గురించి మాట్లాడుతున్నారని, పిల్లలు విషపూరిత గాలిని పీలుస్తూ పెరుగుతున్నారని చెబుతున్నారు. దేశంలోని చిన్నారులు మన ముందే ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా ప్రధాని ఎలా మౌనంగా ఉండగలుగుతున్నారని? రాహుల్ ప్రశ్నించారు. అసలు ప్రభుత్వం ఎందుకు అప్రమత్తత, ప్రణాళిక, జవాబుదారీతనం చూపడం లేదు? గాలి కాలుష్యంపై పార్లమెంటులో చర్చ జరగాలని, ఈ అత్యవసర ఆరోగ్య పరిస్థితిని కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్ట బోయే బిల్లుల జాబితాను కేంద్రం సిద్ధం చేసింది. ఈ సమావేశాల్లో ముఖ్యంగా పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేట్ రంగానికి స్వాగతం పలికేందుకు ఉద్దేశించిన బిల్లుతోపాటు పది బిల్లులను ఈసారి పార్లమెంట్ ఉభయసభల్లో ప్రవేశపెట్టాలని మోదీ సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు లోకసభ, రాజ్యసభ బులెటెన్ లలో కేంద్రం ప్రభుత్వం పలు అంశాలను వెల్లడించింది.అణు ఇంధన బిల్లు, 2025 తోపాటు కార్పోరేట్ చట్టాల (సవరణ) బిల్లు-2025, సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025, జాతీయ రహదారు ల(సవరణ) బిల్లులను ఉభయసభల ముందుకు తీసుకురానున్నారు. జాతీయ రహదారుల విస్తరణ, పొడగింపు కోసం భూసేకరణ ప్రక్రియ అత్యత అత్యంత పారదర్శకంగా, వేగంగా జరిగేందుకు



వీలుగా నేషనల్ హైవేస్(సవరణ) బిల్లు తీసుకొస్తు న్నారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం- 1992, డిపాజిటరీస్ చట్టం %-% 1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్(నియంత్రణ) చట్టం %-% 1956 లను విలీనంచేసేందుకు ఉద్దేశించిన సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025ను తీసుకొస్తున్నారు.ఆర్బిట్రేషన్, కాన్సిలియేషన్ చట్టంలోని 34వ సెక్షన్ కు సవరణలు తేవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. చేయని తప్పులకు కంపెనీల డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నారు.. ఈక్రమంలోనే అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి డైరెక్టర్లకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశ్యంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలియేషన్ చట్ట సంబంధ బిల్లును పార్ల మెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. అయితే పలు సూచనల కోసం కమిటీకి సిఫార్సు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దేశంలో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు లక్ష్యంగా కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని చూస్తోంది. ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(హెచ్ సీఐ) బిల్లు అని పేరును ఖరారు చేశారు. విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలు ఇకపై స్వయంప్రతిపత్తితో పారదర్శకతతో అత్యున్నత విద్యాప్రమాణాలను పాటించేలా చూడడమే ఈ బిల్లు లక్ష్యం. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ), సాంకేతిక విద్యాంశాలను చూసే అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ), టీచర్ల విద్యాంశాలను చూసే జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలిలను విలీనం చేస్తూ హెచ్‌సీ ఐ తేవాలని బిల్లులో ప్రతిపాదించనున్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను బీహార్ ఎస్ ఐ ఆర్ కుదిపేస్తే శీతాకాల సమావేశాలను %ూ×=% 2.0 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కుదిపేయనుంది. దీనికి తోడు రాహుల్ గాంధీ ఓట్ల చోరీ అంశాన్ని మరోసారి పార్లమెంట్లో ప్రస్తావించే అవకాశం ఉంది. %ూ×=% 2.0కి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తున్నాయి. ఇదే అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సన్నద్ధం అవుతున్నాయి.నవంబర్ 10న ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడులో 15 మంది చనిపోగా 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.. దీనిపై కేంద్ర హోం మంత్రి పార్లమెంట్లో ప్రకటన చేయనున్నారు.. ఇప్పటికే ఈ కేసును %చీ×ూ% దర్యాప్తు చేస్తుండగా కీలక విషయాలను వెలుగులోకి తెస్తుంది..కేసు దర్యాప్తు పురోగతి సహా ఉగ్రవాదం పై భారత వైఖరి గురించి పార్లమెంట్ వేదికగా ప్రభుత్వం సమాధానం ఇవ్వనుందిపార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు సాయంత్రం సోనియాగాంధీ నివాసంలో కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాన్ని నిర్వహిస్తోంది.. ముఖ్యంగా దేశవ్యాప్తంగా చర్చానీయంశంగా మారిన సర్ విధానంపై పార్లమెంట్ ను స్తంభింపజేయచాలని విపక్షాలు భావిస్తున్నాయి. దీనితో పాటు ఢిల్లీ వాయు కాలుష్యం అంశం కూడా పార్లమెంట్‌ను కమ్మేయనుందన్న చర్చ జరుగుతుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967